www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
ఆదివారం 09 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 252 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## ఘనంగా మాజీ రాష్ట్ర పతి జాకీర్ హుసేన్ జయంతి

- సీఎం రేవంత్ రెడ్డి

- కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, ఎంపీ, ఎమ్మెల్యే లు

( రాపర్తి భాస్కర్ గౌడ్)

వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8: భారత మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' జాకీర్ హుస్సేన్

2 లో..




### ఇక డబుల్ ఇంజన్ సర్కార్‌కు రంగం సిద్ధం

### ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు



# ఢిల్లీ పీఠంపై కమలదళం

- జైలుకెళ్లిన ఆప్ నేతలంతా ఓటమి
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8( వెలుతురు):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏద్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు



వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప

2 లో..

### ఆప్ నుంచి.. కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

- ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే
- ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ
- బిజెపి కార్యాయలంలో విజయోత్సవ సభలో మోడీ

క్రటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే.. ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా




### బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం

# హిందూ సమాజానికి పెను ప్రమాదం

- బీసీలకు ఘోరమైన అన్యాయం జరుగుతుంటే సంఘాలు నోరెందుకు మూతబడ్డయ్?
- అగ్రవర్ణాలుసహా అందరూ బీసీలకు మద్దతిస్తుంటే మీరెందుకు స్పందించడం లేదు?
- కుల గణనలో బీసీల జనాభాను తగ్గించడం పెద్ద కుట్ర
- తెలంగాణలో ఓటర్లు 3 కోట్ల 35 లక్షల మంది ఉంటే.... జనాభా 3 కోట్ల 70 లక్షలు మాత్రమేనా?
- 4.30 కోట్ల జనాభా ఉందని మేధావులు, గణాంకాలు చెబుతున్నాయి
- మరి 60 లక్షల మంది ఎటు పోయారు?
- కేసీఆర్ ఎస్కేఎస్ సర్వేలు బీసీలు 51 శాతముంటే... రేవంత్ సర్వేలో 46 శాతానికి ఎట్లా తగ్గింది?
- ఇంత ఘోరమైన అన్యాయం జరుగుతుంటే ఇంకా భరిద్దామా?
- మేధావులారా.... మీ మౌనం సమాజానికే అరిష్టం...
- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఎమ్మెల్సీ మ్యాచ్ ఫిక్సింగ్ నడుస్తోంది
- అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టలేదు

11 లో..

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

- బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
- క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
- ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు
- తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి8( వెలుతురు):** సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల



2 లో..

విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షం లో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు.

## ఢిల్లీ లో బీజేపీ ఘన విజయం.

- అవినీతి మయమైన ఆప్ పార్టీని ప్రజలు తిరస్కరించారు.
- దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు.
- తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వం
- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



2 లో..



2 లో..

## అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

- ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి8( వెలుతురు):** అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్.. చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అవినీతిలో మునిగిన కారణంగానే ఢిల్లీ ప్రజలు తిరస్కరించి ఓడించారని అన్నారు. చివరకు లిక్కర్ స్కామ్‌లో కూడా తేలియాడారని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో



## ఘనంగా మాజీ రాష్ట్ర పతి జాకీర్ హుసేన్ జయంతి

జయంతి సందర్భంగా శనివారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, దేశంలో విద్యా రంగం అభివృద్ధికి గొప్ప కృషి చేసిన విద్యావేత్తగా డాక్టర్ జాకీర్ హుస్సేన్ భారత దేశానికి ఎన్నో సేవలు అందించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ,ఎంపీలు డాక్టర్ మల్లు రవి ,చామల కిరణ్ కుమార్ రెడ్డి , కుందురు రఘువీర్ లు ఘనంగా నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలపాలా?

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచిన సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ గారి ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

## ఢిల్లీ లో బీజేపీ ఘన విజయం.

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 08:**

ఢిల్లి అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల బిజెఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారని, ఈ ఎన్నికలతో స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. రోజూ రోజుకు కాంగ్రెస్ పార్టీ కనుమరుగౌతోందని అన్నారు. గతంలో ఆప్ పార్టీ తప్పుడు హామీలతో, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటుండంతో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఏ ఒక అవినీతి ఆరోపణలు లేకుండా, స్వచ్ఛమైన సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోదీ గారిని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గతంలో తెలంగాణలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పట్ల ఆ ప్రభుత్వాన్ని ప్రజలు ఎలా గద్దె దింపారో, ప్రస్తుతం ఢిల్లీ ఎన్నికల్లో కూడా ప్రజలు అలాంటి తీర్పే ఇచ్చారని, రాబోవు రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలో కూడా ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ అవినీతి పాలన మాదిరిగానే కాంగ్రెస్ పాలన కొనసాగుతున్నదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ ఛీదరించుకుంటున్నారని అన్నారు. తెలంగాణలో రాబోయేది రామ రాజ్యమే అని ఎమ్మెల్యే అన్నారు.

## అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు

ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. 'కేజ్రీవాల్, సిసోదియా లాంటి నేతలను ఢిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. ఢిల్లీలో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు. మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.. రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజ్రీవాల్ నాయకత్వంలోనే ఢిల్లీలో లిక్కర్ స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు.. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది. ఎన్ని ఉచితాలు ఇస్తామన్నా కేజ్రీవాల్‌ను ప్రజలు నమ్మలేదు. జైలు నుంచే పరిపాలన చేసిన కేజ్రీవాల్ డ్రామాలను ప్రజలు తిప్పికొట్టారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఢిల్లీలో ఇకపై అభివృద్ధి జరగనుంది' అని కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు భారీ విజయాన్ని కట్టబెట్టినందుకు అక్కడి ప్రజలకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. కేజ్రీవాల్ పాలనలో ఢిల్లీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ఇరుక్కుపోయి ఢిల్లీ ప్రజల పరువు తీశారన్నారు. కేజ్రీవాల్ విధానాలను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారనే దానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపైన దేశ ప్రజలకు నమ్మకం లేదన్నారు. మోదీ పాలన వల్లే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## పంచాయితీ ఎన్నికలకు సిద్ధం కావాలి

- బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి పిలుపు

**రంగారెడ్డి,ఫిబ్రవరి8( వెలుతురు):**

రాష్ట్రంలో త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కార్యకర్తలు ఎక్కడా ఇబ్బందులకు గురి కావాలని ఆయన పిలుపునిచ్చారు.అబద్దాలతో కాలం వెళ్లదీస్తున్న కాంగ్రెస్‌ను బొంద పెట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు నడుం బిగించాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బుగ్గరాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అమలు కాని అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలను నట్టేట ముంచిందని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెడితే, కాంగ్రెస్ సర్కారు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. ప్రజల ఓట్లతో గెలుపొంది గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పెత్తందారిగా వ్యవహరిస్తున్నారని మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. సమస్యలు పరిష్కరించాలని తమ వద్దకు వెళ్లిన కార్యకర్తలను గ్రామీణ ప్రాంత ప్రజలను పట్టించుకోవటం లేదని తెలిపారు. అతనితోపాటు వెళ్లిపోతున్న ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కోట్లాది రూపాయల నిధులతో తమ నియోజకవర్గాలను అభివృద్ధి చేసుకుంటుంటే, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మాత్రం ప్రజల ఓట్లతో గెలుపొంది ప్రజలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పూర్తవుతున్నప్పటికీ ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఏ అభివృద్ధి పనికి కూడా తట్టెడు మట్టి పోయలేదని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలని క్యాంప్ కార్యాలయాలు నిర్మించి ఇచ్చారని.. కానీ అది ఇబ్రహీంపట్నంలో ఎందుకు పనికి రాకుండా పోయిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ క్యాంపు కార్యాలయంలో నివాసం ఉన్నానని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా ఎప్పటికప్పుడు పరిష్కరించేవాడని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలను కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పోలీసుల అండదండలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. మా కార్యకర్తలను ఎక్కడ కూడా ఇబ్బందుల గురిచేసిన పోలీస్ స్టేషన్ ముందు ధర్నా దిగుతామని ఆయన హెచ్చరించారు. పోలీసు అధికారులు ప్రభుత్వ ఉద్యోగుల సమాజంలో మెలగాలని అన్నారు. మా కార్యకర్తల దగ్గరికి వస్తే ఊరికించి కొడతామన్నారు.

# అర్బన్ నక్సల్స్ చేతిలో తెలంగాణ విద్యా వ్యవస్థ బందీ

- విద్యార్థులకు తుపాకులిచ్చి మరో కొండపల్లి సీతారామయ్య, చంద్ర పుల్లారెడ్డిలను తయారు చేయాలనుకుంటోంది
- నేటి విద్యార్థులను మరో అంబేద్కర్, పటేల్, ఛత్రపతి గా తీర్చిదిద్దేందుకే న్యూ ఎడ్యుకేషన్ పాలసీ తెచ్చినం...
- గన్నుల రాజ్యం కావాలా? పెన్నుల రాజ్యం కావాలా? ఆలోచించండి
- కరీంనగర్ లోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 08:**

అర్బన్ నక్సల్స్ చేతిలో తెలంగాణలోని విద్యా వ్యవస్థ బందీగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. "తెరమరుగైన అంశాలను వెలుగులోకి తెచ్చి నేటి విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్ది బాబాసాహెబ్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయిపటేల్, తాంతియా తోపే, ఛత్రపతి శివాజీ, వీర సావర్కర్ లాగా తీర్చిదిద్దేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చి అమలు చేస్తుంటే.... తెలంగాణలో మాత్రం అర్బన్ నక్సల్స్







చేతిలో విద్యా వ్యవస్థ బందీ అయ్యింది. నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి విద్యార్థులను చంద్ర పుల్లారెడ్డి, కొండపల్లి సీతారామిరెడ్డి లాగా తయారు చేయాలని చూస్తోంది"అని మండిపడ్డారు. నరేంద్రమోదీ దేశాన్ని సుస్థిరంగా ఉంచుతూ పెన్నులతో రాజ్యంగా మారుస్తుంటే... తెలంగాణ ప్రభుత్వం గన్నుల రాజ్యం కావాలని చూస్తోంది. ఏది కావాలో నేటి సమాజం ఆలోచించాలి"అని కోరారు.

శనివారం రోజున కరీంనగర్ లోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను, డ్యాన్స్ షోలను వీక్షించారు. అంతకుముందు సంజయ్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. ఏమన్నారంటే... అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ (Academic Heights Public School) యాన్యువల్ డే (వార్షికోత్సవం) సందర్భంగా మీ అందరినీ కలిసేందుకు ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది.

నేను ఇప్పటి వరకు చాలా స్కూల్స్ వార్షికోత్సవాల్లో పాల్గొన్న. ఇప్పుడు సొసైటీని శాసిస్తున్న కార్పొరేట్ స్కూళ్లు నిర్వహించే కార్యక్రమాలకు కూడా వెళ్లొచ్చిన. కానీ ఈ AHP (Academic Heights Public School) స్కూల్ నాకు కాస్త డిఫరెంట్ గా కన్పిస్తోంది.

ఎందుకంటే ఒకటి...ఒకటి... రెండు.... రెండు... మూడు... మూడు... నాలుగు... నాలుగు...ఐదు..ఐదుసహా టాప్ ర్యాంకులన్నీ మావేనంటూ ఇప్పుడున్న కార్పొరేట్ స్కూల్స్ అన్నీ కోట్ల రూపాయల యాడ్స్ ఇచ్చి పబ్లిసిటీ చేసుకుంటూ విద్యను వ్యాపారం చేస్తున్నాయి. స్టూడెంట్స్ కు ఏ విషయంలో ఆసక్తి ఉందో, ఏ రంగమంటే ఇష్టమో అర్థం చేసుకోకుండా చదువు ఒంటపట్టదని తెలిసి కూడా మార్కుల కోసం బట్టీ పట్టిస్తుంటరు. వాళ్లను ఒక యంత్రాలుగా మారుస్తున్నరు. కార్పొరేట్ స్కూళ్లలో విద్యార్థులతో బట్టీ పట్టి చదివిస్తున్నరు. ర్యాంకులను కొంటున్నరు. ఇది చాలా బాధాకరం.

నేను ఇక్కడికి వచ్చే ముందు స్కూల్ ఛైర్మన్ శిరీష ను అడిగిన. అసలు మీరు ఏ ఉద్దేశం, ఏ లక్ష్యంతో స్కూల్ పెట్టారు? అది అమలవుతోందా? అని.... శిరీషగారు ఏమన్నారంటే... కరిక్యులర్ (పాఠ్యాంశాలు) తోపాటు కో కరిక్యులర్ (సహా పాఠ్యాంశాలు) అనుభవాలకు కూడా సమాన (ఈక్వల్) ప్రాధాన్యతనిస్తూ పిల్లలు సంతోషంగా, ఇష్టపడి నేర్చుకునేలా చేసేందుకు ఈ స్కూల్ ను స్థాపించామన్నారు...

రియల్ లైఫ్ లో కూడా పోటీ పడేలా స్టూడెంట్స్ ను తీర్చిదిద్దుతున్నామని, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ (NEP) విధానాన్ని ఇంప్లిమెంట్ చేస్తూ 21st Century skills (21వ శతాబ్దపు నైపుణ్యాల) అనుగుణంగా విద్యను బోధిస్తున్నామని చెప్పారు. అట్లాగే "మాకు ప్రతీ స్టూడెంట్ ప్రత్యేకమైన వాడే. ఆ స్టూడెంట్ కు ఉన్న ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని సొంతంగా అభ్యసించేలా(లెర్నింగ్) ప్రోత్సహిస్తూ ప్రపంచ వేదికలపై (గ్లోబల్ ప్లాట్ ఫాం) పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. నాకు చాలా సంతోషమేసింది. ఒక్కో స్టూడెంట్ పై స్పెషల్ గా కాన్సంట్రేట్ చేస్తూ మీలో(స్టూడెంట్స్) ఉన్న బలమేంటి, బలహీనతలేంటో గుర్తించి భయాలను పొగుడుతూ ఇష్టపడి చదివేలా చేస్తున్న AHP మేనేజ్ మెంట్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా...

నిజం చెప్పాలంటే గత 60 సంవత్సరాల నుంచి భారత విద్యా విధానం ఆశించిన ఫలితాలివ్వలేదు.



భారత జాతిని బలహీనంగా చూపించి, భారతదేశంపై దండయాత్ర చేసి, ఇక్కడి ప్రజలపై అత్యాచారాలు చేసిన వాళ్ళను గొప్ప వాళ్ళు గా చరిత్ర లో చూపించారు. మన సంస్కృతిని చరిత్ర నుంచి తుడిచి పెట్టే ప్రయత్నం చేసిన కొన్ని రాజవంశాలను ఇప్పటివరకు గొప్పగా వర్ణించారు.

షాజహాన్ తాజ్మహల్ కట్టించిండు కాబట్టి గొప్పవాడని రాశారు. కానీ అదే షాజహాన్ తాజ్ మహల్ ను నిర్మించిన కూలీల చేతులు నరికించిన వాస్తవాన్ని మాత్రం దాచిపెట్టారు. అట్లాగే నిజాం గొప్పోడని చెప్పారు. కానీ మన తెలంగాణ ఆడబిడ్డలను నగ్నంగా బతుకమ్మ ఆడిస్తూ, అరాచకాలు, హత్యలకు పాల్పడ్డ విషయాన్ని తెరమరుగు చేశారు.

అందుకే ప్రధాని నరేంద్ర మోడీ గారు న్యూ ఎడ్యుకేషన్ పాలసీ తీసుకువచ్చారు . మన చదువు దేశంపై భక్తిని పెంచడమే కాకుండా ఆ విద్యార్థి యొక్క జీవితాన్ని కూడా అద్భుతంగా తయారు చేసేలా విద్యా విధానాన్ని రూపొందించి దేశమంతా అమలు చేయాలని చూస్తున్నరు. తెరమరుగైన అంశాలను వెలుగులోకి తెచ్చి నేటి విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్ది బాబాసాహెబ్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయిపటేల్, తాంతియా తోపే, ఛత్రపతి శివాజీ, వీర సావర్కర్ లాగా తీర్చిదిద్దేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకొచ్చింది. కానీ తెలంగాణలో మాత్రం అర్బన్ నక్సల్స్ చేతిలో విద్యా వ్యవస్థ బందీ అయ్యింది. నక్సల్స్ భావజాలాన్ని జొప్పించి విద్యార్థులను చంద్ర పుల్లారెడ్డి, కొండపల్లి సీతారామిరెడ్డి లాగా తయారు చేయాలని చూస్తోంది. నరేంద్రమోదీ దేశాన్ని సుస్థిరంగా ఉంచుతూ పెన్నులతో రాజ్యంగా మారుస్తుంటే... తెలంగాణ ప్రభుత్వం గన్నుల రాజ్యం కావాలని చూస్తోంది. ఏది కావాలో నేటి సమాజం ఆలోచించాలి.

# ఢిల్లీ పీఠంపై కమలదళం

ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సిఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో దిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో 5 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది. అంతేకాదు.. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేకపోయింది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూదిల్లీ స్థానం నుంచి ఓటమి చవిచూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. దిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ.. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమిపాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లోత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

### ఆప్ నుంచి.. కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి

ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు.. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. దిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. దిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన దిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. దిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి దిల్లీకి విముక్తి లభించింది. పదేళ్లపాటు దిల్లీని అహంకారంతో పరిపాలించారని అన్నారు. ఇక నుంచి దిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. దిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు దిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం అన్నారు. దిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. దిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. దిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం దిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. దిల్లీలో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. దిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. దిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. దిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. దిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం' అని మోదీ హామీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ జీరోతో పోటీ పడిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గతకొంతకాలంగా హిందూగా నటించే ప్రయత్నం చేసి భంగపడ్డారని అన్నారు. దిల్లీలో చరిత్రాత్మక విజయం సాధించాం. ఈ విజయం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారికి కృతజ్ఞతలని అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోంది. దిల్లీ ప్రజలు మా పార్టీపై విశ్వాసం ఉంచారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ దిల్లీ ప్రజలు మా వెంట ఉన్నారు. 7 లోక్‌సభ సీట్లలోనూ మా పార్టీని గెలిపించారు. పేదలు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు తేవడమే మోదీ లక్ష్యం. దిల్లీలో సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నాం. దిల్లీ ప్రజలు సురక్షితమైన తాగునీరు, మంచి రహదారులు కోరుకుంటున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ.. అబద్దాలు ఆడే పరిశ్రమ లాంటిదని ఎద్దేవా చేశారు.

## ఢిల్లీ మనదే గల్లీ మనదే-బీజేపీ కార్య కర్తల సంబరాలు



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 8:**
భారతీయ జనతా పార్టీ ఢిల్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం హయత్ నగర్ డివిజన్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో కార్య కర్తలు సంబరాలను నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదేశాలతో డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను ఆధ్వర్యంలో హయత్ నగర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం వద్ద బాణాసంచ కాల్చి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో బిజెపి కార్యకర్తలు సంబరాల నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్ గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ ,నాయకులు వస్పురి వెంకటేష్ ,పిట్టల జంగం ,క్రిష్ణ ,బాలు నాయక్ ,సురేష్ ,శ్రీధర్ ,శ్రీను ,శ్రీకాంత్ ,విష్ణు ఇతర నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ పర్యటన పూర్తిచేసుకొని స్వదేశానికి విచ్చేసిన టీడీపీ నేత..

- మహాకుంభమేళాలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన తెలం గాణ తెలుగుదేశం పార్టీ జాతీ య ప్రచార కార్యదర్శి జె.దశరథ్
- శంషాబాద్ విమానాశ్రయం వద్ద వారి కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు ఘన స్వాగతం...



**వెలుతురు, హైదరాబాద్ 08, ఫిబ్రవరి :**
అంబర్ పేట ప్రాంతానికి చెందిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీ య ప్రచార కార్యదర్శి జె.దశరథ్ విదేశీ పర్యటనను ముగించుకుని శుక్రవారం రాత్రి శంషాబాద్ విమా నాశ్రయానికి వచ్చారు. ఈ సంద ర్భంగా వారి కుటుంబ సభ్యులు, పలువురు టీడీపీ కార్యకర్తలు ఆయ నకు ఘన స్వాగతం పలికారు. అ నంతరం దేశంలోనే అత్యంత భక్తి పారవశ్యంతో గత జనవరి నె లలో ప్రారంభమైన మహా కుంభ మే ళలో తన కుమార్తె జంగం శిరిషతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చే శారు. అనంతరం దశరథ్ మాట్లాడు తూ...తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షు డు, ఏపీ సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శంషా బాద్ విమానాశ్రమం నుంచి దుబాయ్, అబుద్దబిలో పర్యటించి, ఆదే శం ఇంత త్వరగా ఎలా అభివృద్ధి జరిగిం ది అనే అంశంపై 5రోజుల పాటు పర్యటిం చినట్లు ఆయన వివరించారు. అందరికీ శాంతి సామరస్యం శ్రేయస్సు కోసం తా ము మహా కుంభమేళంలో పాల్గొని గంగ ను ప్రార్థించామని ఆయన తెలిపారు.

## తుక్కుగూడలో హైడ్రా కూల్చివేతలు

- సూరన్ చెరువులో ఆక్రమణల కూల్చివేత



**వెలుతురు, తుక్కుగూడ 08, ఫిబ్రవరి :**
రంగారెడ్డి జిల్లా తుక్కు గూడ మున్సిపాలిటీ మంఖాల్ రెవెన్యూ పరిధిలో వెలసిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు శనివారం నేలమట్టం చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమక్షంలో సూరం చెరువు ఎఫ్ టిఎల్ పరిధిలో ఫ్రీకాస్ట్ నిర్మించిన కాంపౌండ్ వాల్, ఇతర నిర్మా ణాలను ఇవాళ ఉదయం అధికారు లు తొలగించారు. అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడు తూ...అక్రమంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్ సెట్,పీజీ ఈసెట్ 'కీ' అభ్యంతరాలకు రూ.500 ఫీజు రుసుమా ?? ఇదెక్కడి న్యాయం ??

- ఫీజు రుసుము రూ.500 నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి.
- బీసీ నేత లింగంగౌడ్ డిమాండ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 08:**
ఎప్ సెట్, పిజీ ఈ సెట్ తదితర ప్రవేశ పరీక్షల ప్రాథమిక 'కీ' లపై అభ్యంతరాలను తెలుసుకునేందుకు రూ.500 చెల్లించాలని ప్రకటించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా గారు కలుగ చేసుకొని ప్రాథమిక అభ్యంతరాలకు రూ.500 ఫీజు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. మెజార్టీగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులే ఉన్నారని వారిపై ఆర్థికంగా భారం పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జన సైన్యం అద్యక్షుడు సింగం నగేష్, ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

## డివిజన్ లోని పలు ప్రాంతాల్లో మేల్కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

- జలమండలి జనరల్ మేనేజర్ రామకృష్ణ ను కలిసిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 08:**
శనివారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జలమండలి జనరల్ మేనేజర్ రామకృష్ణ గారిని కలిసి డివిజన్లోని పలు ప్రాంతాల్లో మేల్కొన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈ సమావేశంలో భాగంగా వైజంక్షన్ దత్తాత్నగర్ రోడ్ నెంబర్ 6 మరియు మొదలైన ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి వెంటనే దాన్ని పరీక్షించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జలమండలి మజా మేనేజర్ కృష్ణ కాంగ్రెస్ నాయకులు జాకి, ప్రియరాజ్, సుందీప్, హితేష్ తదితరులు పాల్గొన్నారు



## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను కలిసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి , ఎంపీలు

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 8:**
కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ని శనివారం నాడు ఢిల్లీలోని వారి నివాసంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కలిశారు,ఈ సందర్భంగా రాష్ట్రానికి కేంద్రం నుండి రావలసిన ఆర్థిక వనరులకు సంబంధించి పలు అంశాలను గురించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వారికి విజ్ఞప్తి చేయడం జరిగింది.వివిధ కార్పొరేషన్లు ఎస్పీవీ ల ఋణ పునర్వ్యవస్థీకరణ (Restructuring of Debt) - ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ.తెలంగాణ ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 తిరిగి చెల్లింపును వేగవంతం చేయాలని కోరారు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద, విభాగం 94(2) ప్రకారం, తెలంగాణకు రావలసిన వెనుకబాటుగా ఉన్న జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరడం జరిగింది. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం ప్రభుత్వ పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత (Excess Liability) మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశం.ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 కింద నిధుల బదిలీ (Transfer of Funds) కోరుతూ విజ్ఞప్తి చేయడం జరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం కోసం చొరవ చూపాలని కోరారు,ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్ ,చామల కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ భస్మాసుర హస్తమే : మంత్రి కొండా సురేఖ

- ఢిల్లీ ఎన్నికల్లో అప్ ఓటమీ బీఆర్ఎస్ కవిత కారణం అంటూ విమర్శలు

( రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8:**
బిఆర్ఎస్ పార్టీ భస్మాసుర హస్తమే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పరాజయానికి కారణం అదే అని రాష్ట్ర మంత్రికొండా సురేఖ ఆరోపించారు,ఎమ్మెల్సీ కవిత, కేజ్రీవాల్ ల లిక్కర్ స్కాం ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలకు దూరం చేసిందన్నారు,ఢిల్లీ అసెంబ్లీ ఫలితాలనుద్దేశించి రాహుల్ గాంధీ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితమైనవి అంటూ మంత్రి సురేఖ మండిపడ్డారు, ఈ అహంకారాన్ని అణచివేసేందుకే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పారు, అధికార పక్షమైన, ప్రతిపక్షమైనా కాంగ్రెస్ పార్టీది ఎప్పుడూ పోరాట పంథానే అన్నారు,కాంగ్రెస్ పార్టీ పరమోన్నత లక్ష్యం ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ భస్మాసుర హస్తం ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని నిండా ముంచిందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పై మంత్రి కొండా సురేఖ స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితతో కేజ్రీవాల్ లిక్కర్ వ్యాపారం ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలకు దూరం చేసిందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఫలితంగానే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ చతికిలపడిందని తెలిపారు. రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టిన బిఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు దేశంలోని మిగతా పార్టీలను భ్రష్టు పట్టిస్తూ బిజెపిని నిలబెడుతున్నారని ప్రజలు అనుమానిస్తున్నారని మంత్రి తెలిపారు. లిక్కర్ స్కాంతో ఆప్ ప్రభుత్వం, కేజ్రీవాల్ పై వ్యతిరేకతే ఆప్ పరాజయానికి దారితీసిందన్న ప్రముఖ సామాజిక కార్యకర్త అన్నా హజారే వ్యాఖ్యల్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలిసి నడిస్తే అసెంబ్లీ ఎన్నికల ఫలితం మరోలా వుండేదని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, ఆప్ విడివిడిగా పోటీ చేయడం వల్ల బిజెపి పార్టీకి మేలు జరిగిందని అన్నారు. కేజ్రీవాల్ వ్యూహాత్మక తప్పిదాలే బిజెపికి కలిసి వచ్చాయని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు. ఈ ఫలితాలన్నింటికి కేజ్రీవాల్ స్వయంకృపారాదమే కారణమని పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పై రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ కెటిఆర్చేసిన వ్యాఖ్యలు అహంకార పూరితమైనవని మంత్రి సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అహంకారమే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమికి, పార్లమెంటు ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితమవడానికి కారణమైందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. పోరాటానికి ప్రత్యామ్నాయ పదమే కాంగ్రెస్ పార్టీ అని మంత్రి సురేఖ అన్నారు. గెలుపోటములు కాంగ్రెస్ పార్టీకి కొత్త కాదని, అధికార పక్షమైన, ప్రతిపక్షమైన నిత్యం ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాట పంథాను వీడదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా భయపడే బిఆర్ఎస్ పార్టీ గెలుపోటములు గురించి మాట్లాడటం విడ్డూరంగా వున్నదని మంత్రి అన్నారు. ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం సాధిస్తుందని మంత్రి సురేఖ ధీమా వ్యక్తం చేశారు.



## బీసీ సంఘాలు, మేధావులతో మంత్రి పొన్నం, ప్రభుత్వ సలహాదారు కేశవరావుల భేటీ



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు , హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8:**
దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల సర్వే ను అభినందించిన బీసీ సంఘాలు ఈ సందర్భంగా బీసీ సంఘాలను అనుమానాలను నివృతి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ,వారి సూచనలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోతాం మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు, దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ సమగ్ర ఇంటింటి కుటుంబ కుల సర్వే సమాచారం రాష్ట్రంలో ఉందని బీసీ సంఘాలు, బీసీ మేధావులు తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందించారు. సచివాలయంలోని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంఘాల నేతలు ,మేధావులు ,ప్రొఫెసర్ లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో వారికి ఉన్న అనుమానాలను నివృతి చేశారు. గత సంవత్సరం ఫిబ్రవరి 2024 నా క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని అదే నెల 16వ తేదీన శాసనసభలో బీసీ కులగనుల పైన తీర్మానం చేసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తర్వాత పార్లమెంటు ఎన్నికల వల్ల కొంత ఆలస్యమైనట్టు వెల్లడించారు. ప్రభుత్వం బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులను నియమించిందని తెలిపారు. బీసీ కమిషన్ దగ్గర ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడంతో ప్లానింగ్ డిపార్ట్మెంట్ కి సమగ్ర సర్వేను అప్పగించింది. 150 ఏళ్ల ను ఒక గ్రూపింగ్ చేసి పదిమంది ఎన్యూమరేటర్లకు ఒక పరిశీలకుడు లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు ఈ సర్వే నిర్వహించాలని రాష్ట్రస్థాయిలో సందీప్కుమార్సుల్తానియ ,హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి దీనిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని తెలిపారు. సర్వే కోసం 160 కోట్ల ప్రభుత్వం కేటాయించిందని గ్రామాల్లో సర్వే బాగా జరిగిందని హైదరాబాద్ లాంటి నగరాల్లో కొంత ఇబ్బంది ఏర్పడిందని సమావేశంలో చర్చించారు.రాహుల్ గాంధీ ఆదేశాల కనబడడం గా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుల గణన పూర్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో దేశంలో అత్యంత పారదర్శకంగా రాజకీయ, సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా మేంఎంతో మాకుఅంత నినాదాన్ని నిజం చేయడానికి ఇంటింటి సమగ్ర కుల సర్వే నిర్వహించడం జరిగింది. దీనిని కొన్ని ప్రతిపక్ష పార్టీలు అభ్యంతరాలు లేవనెత్తి గోరంతను కొండంత చేస్తూ కుల సర్వేను తప్పుపడుతున్న తరుణంలో బీసీ సంఘాలు , మేధావులు , ప్రొఫెసర్ల తో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.బీసీ కుల గణన ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని సమాజంలో అట్టడుగు వర్గాలకు న్యాయం చేయడానికి ఎవరు ఎలాంటి సలహాలు సూచనలు ఇచ్చిన స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.రాహుల్ గాంధీ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన ద్వారా సామాజిక న్యాయం చేకూరుస్తూ దేశంలోనే మొదటిసారిగా కుల సర్వేను పారదర్శకంగా నిర్వహించిందని తెలిపారు. పలు బీసీ సంఘాలు నేతలు ఇచ్చిన సూచనలు స్థానిక సంస్థల ఎన్నికలు తదితర రాజకీయ రిజర్వేషన్లు , బీసీ ఎంపవర్మెంట్, బీసీ డిక్లరేషన్ అమలు వారి సలహాలు సూచనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికీ తీసుకెళ్లి అమలయ్యేలా చూస్తామని బీసీ ల సామాజిక న్యాయం జరగడానికి తమ ప్రభుత్వం పార్టీ కట్టుబడి ఉంటుందని బీసీ సంఘాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.తమ ప్రభుత్వం ఓపెన్ గా సలహాలు సూచనలు స్వీకరిస్తుందని ఇందులోఎలాంటిదాపరికాలు ,విమర్శలు లేవన్నారు. రాజకీయ లబ్ధి కొరకు కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ ,10 సంవత్సరాలుగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ లు బీసీ లను అణగదొక్కి సామాజిక న్యాయం చేయకుండా వారు ఉన్నప్పుడు కుల గణన చేయలేదు. పారదర్శకంగా పని చేస్తున్న తమ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎంపి సురేష్ షెట్కర్ ,ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ , కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కి,మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్,బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాశ్ ,తిరుమలగిరి సురేందర్ ,బాలలక్ష్మి, కార్పొరేషన్ చైర్మన్ లు నూతి శ్రీకాంత్ గౌడ్ , జ్ఞానేశ్వర్, ఈరవత్రి అనిల్, మెట్టు సాయి కుమార్,జైపాల్ , వినయ్ కుమార్, సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య , జాజుల శ్రీనివాస్ గౌడ్ , మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకులా భరణం కృష్ణమూర్తి , మాజీ ఐఏఎస్ చిరంజీవులు ,మురళి మనోహర్, తాడురీ శ్రీనివాస్ , బాలరాజు గౌడ్, దాసు సురేష్ శ్రీనివాస్ పలువురు బీసీ సంఘం నేతలు ,ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు,





## హయత్ నగర్ నారాయణ విద్యార్థుల ప్రభంజనం

**హయత్ నగర్ వెలుతురు ఫిబ్రవరి 08:**
నారాయణ పాఠశాలల విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ నారాయణ విద్యాసంస్థల కీర్తి ప్రతిష్ఠలను విశ్వవ్యాప్తంగా పెంపొందిస్తున్నారు. 2024 లో లైవ్ ఇన్ ఎ హెల్త్ స్పేస్ డిజైన్ పోటీలు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించగా - అందులో బంగ్లాదేశ్, బల్గేరియా, కెనడా, ఐస్లాండ్, ఇండియా ఇండోనేషియా, పాకిస్తాన్, పెరూ, రోమేనియా, టర్కి, యునైటెడ్ స్టేట్స్, వంటి 11 దేశాలకు చెందిన 9,028 మంది విద్యార్యలు పాల్గొనేందుకు 1641 ఎంట్రీలలో రావడం జరిగింది. ఈ పోటీల్లో సృజనాత్మకత వినూత్న పని ఎన్.ఎస్.ఎస్.ఎ (నాసా) ప్రాజెక్టులో హయత్ నగర్ బ్రాంచ్ నారాయణ స్కూల్ 8 వ తరగతి లార్జ్ గ్రూప్ విద్యార్థులు డి. లక్ష్మి ప్రణతి, వర్షన్, చిత్ర ఎన్, హర్షిత్, జి.రిషి-సింగ్, వి. వి. చంద్రబోస్, జి.గౌతమ్ రెడ్డి, జె. సాయి చరన్, స్వాస్థ్య ప్రాజెక్టు పేరుతో, డి.లక్ష్మిల ప్రనతి అంతరిక్ష పోషణ్ అనే ప్రాజెక్టును రూపొందించారు. ఇందుకుగాను నారాయణ పాఠశాల విద్యార్థులకు 2024 లైవ్ ఇన్ ఏ హెల్తి స్పేస్ డిజైన్ పోటీల్లో ద్వితీయ బహుమతిని సాధించారు మరియు ఏడవ తరగతిన చెందిన విద్యార్థులు .వి. క్రిశాల్ రెడ్డి, వి. రిషన్ రెడ్డి , వి. రిచి రెడ్డి, ఎం. అక్షిత, జి. మాన్విత పి. మోక్షిత సాయి, కె. మానస్వి చంద్రుడు ప్రాజెక్ట పేరుతో సృజనాత్మకత వినూత్న కార్యక్రమం ఎన్.ఎస్. ఎస్ (నాసా) ప్రాజెక్టులో అత్యద్భుత ప్రతిభ కనబరచి 11 దేశాల నుండి వచ్చిన విద్యార్థుల నుండి పోటీ తట్టుకొని నిలిచి ద్వితీయ బహుమతి విజేతలుగా నిలిచారు ఈ సంధర్భంగా విజయం సాధించిన విద్యార్థులను జి.ఎంగోపాల్ రెడ్డి , ఎ.జి.యం రవీంద్రబాబు,శివరంజనిఆర్ అండ్ డి, సృజన్ కో ఆర్డినటర్, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ లావణ్య ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లోనూ ప్రతిభ దాగి ఉంటుందని, వారి నైపుణ్యాన్ని బయటికి తీస్తే వారు ప్రతిభావంతులుగా మారుతారని నారాయణ పాఠశాలల విద్యా సంస్థ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల హయత్ నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ లావణ్య రెడ్డి, అకాడమిక్ డీన్ నాజిర్, తదితరులు పాల్గొన్నారు






## సంపాదకీయం..

# కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం

రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు, ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధారాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ..కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శించడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు. రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటానంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్ధంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

# మోడీ రాజకీయాలతో చిత్తయిన కేజ్రీవాల్

- సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు
- మోడీని ఎదరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8( వెలుతురు):**




రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్దాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజీవ్రాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజీవ్రాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజీవ్రాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజీవ్రాల్‌ను ఓడించాలని మోదీ టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజీవ్రాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టా÷-గ్గ÷ట్ ఫిక్స్ చేసి మరీ కేజీవ్రాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది. కేజీవ్రాల్ దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో మోదీని టార్గెట్ చేశారు. పరుష పదజాలంతో కేంద్రప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. ముఖ్యంగా మోదీపై పదునైనా విమర్శలు చేసేవారు. కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉండటంతో ఢిల్లీలో ఈసారి గెలిస్తే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనలో కేజీవ్రాల్ ఉన్నారు. కాంగ్రెస్ లేకుండా అన్ని ప్రాంతీయ పార్టీలతో కలిపి ఓ కూటమిని ఏర్పాటుచేయాలనే ప్లాన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కేజీవ్రాల్‌ను ఎమ్మెల్యేగా తన సొంత నియోజవకర్గంలో ఓడించాలనే లక్ష్యంతో పర్వేష్‌ను రంగంలోకి దింపారు. మోదీ తన లక్ష్యసాధనలో సక్సెస్ అయినట్లు ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే అర్థమవుతోంది. విద్యావంతులు, ఉద్యోగులు ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ కేజీవ్రాల్ వెనుకబడ్డారు. ఆ తర్వాత ఈవీఎంల ఓట్ల లెక్కింపులో రెండు, మూడు రౌండ్లు స్వల్ప మెజార్టీ కనబర్చినప్పటికీ రెండు నుంచి మూడు వందలకు మించి అధిక్యం కనబర్చలేదు. మొత్తం 13 రౌండ్లకు గానూ మొదటి రౌండ్‌లో కేజీవ్రాల్‌పై పర్వేశ్ 74 ఓట్ల మెజార్టీ సాధించారు. రెండో రౌండ్‌లో కేజీవ్రాల్ 328 ఓట్లు ఎక్కువ సాధించారు. దీంతో కేజీవ్రాల్ స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. మూడో రౌండ్‌లో కేజీవ్రాల్ దాదాపు 90 ఓట్లు పర్వేష్‌పై ఎక్కువుగా సాధించారు. ఆ తర్వాత నాల్గవ రౌండ్ పర్వేష్ అధిక్యం సాధించగా.. ఐదో రౌండ్‌లో కేజీవ్రాల్ అధిక్యాన్ని సాధించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో రౌండ్‌లో పర్వేష్ అధిక్యాన్ని సాధించారు. దీంతో పది రౌండ్లు ముగిసే సమయానికి పర్వేష్ .. కేజీవ్రాల్‌పై 1844 ఓట్ల అధిక్యాన్ని కనబర్చారు. మిగిలిన మూడు రౌండ్ల లెక్కింపు తర్వాత పర్వేష్ స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు.

# ఇలా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి

- అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది
- ఢిల్లీ ఫలితాల తీరుపై జమ్మూకశ్మీర్ సింఎం ఓమర్ అబ్దుల్లా
- ఆప్, కాంగ్రెస్‌ల తీరుపై అసహనం

**శ్రీనగర్,ఫిబ్రవరి8( వెలుతురు):**



దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్‌ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీయే సర్కారును గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిగా ఏర్పడ్డాయి. ఎన్నికల సమయంలో స్థానిక పార్టీలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ చేయకుండా వారికే అవకాశం ఇవ్వాలనే ఒప్పందంతో ఈ కూటమి ఏర్పడింది. కాగా ఆప్ అధికారంలో ఉన్న దిల్లీలో తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే అప్పటికే జరిగిన లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాన్ని ఎదుర్కోవడంతో ఆప్ దానికి అంగీకరించలేదు. దీంతో రెండు కూటమి పార్టీలు ఒంటరి పోరుకు సిద్ధమయ్యాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం పేలవమైన పనితీరుపై ప్రతిపక్ష వర్గాల మధ్య మేధోమథనం తీవ్రమైంది. ఇండియా అలయన్స్‌లో ముఖ్యమైన భాగస్వామి అయిన నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఢిల్లీ ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ను పంచుకున్నారు. రామాయణాన్ని షేర్ చేసిన ఒమర్ అబ్దుల్లా, 'మీలో మీరు మరింత పోరాడండి' అని రాశారు. దీని ద్వారా, ఎన్నికల సమయంలో ఇండియా అలయన్స్‌లో స్పష్టంగా కనిపించిన విభేదాలపై ఆయన వ్యంగ్య వ్యాఖ్య చేశారు. ఇంకా కొట్లాడుకోండి, ఇంకా దారుణ ఫలితాలు చూస్తారంటూ ఒమర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఢిల్లీ ఫలితాలపై స్పందిస్తూ.. రామాయణం వీడియోని షేర్ చేశారు ఒమర్ అబ్దుల్లా..ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రారంభ ట్రెండ్స్‌లో, భారతీయ జనతా పార్టీ మెజారిటీ సాధిస్తున్నట్లు కనిపిస్తోంది. అదే సమయంలో, ఆమ్ ఆద్మీ పార్టీ బీజేపీ నుంచి గట్టి పోటీని ఎదుర్కొంటోంది. ఢిల్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 36 సీట్లు అవసరం. ఈ నేపథ్యంలో ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు కావల్సిన మేజిక్ ఫిగర్‌ను బీజేపీ దాటేసినట్లు కనిపిస్తుంది.

# అక్రమ వలసదారులను వెనక్కి పంపితే తప్పా..?

- ట్రంప్ తీరుతో మోడీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- విదేశాంగ విధానం తెలియని కాంగ్రెస్ నేతలు

**వాషింగ్టన్,ఫిబ్రవరి8( వెలుతురు):**





అమెరికాలో అక్రమంగా తిష్టవేసిన వివిధ దేశాల వారిని గుర్తించి వెనక్కి పంపించే విషయంలో అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలపై విమర్శలు రావడం సహజం. వీరంతా వీసా తీసుకుని అక్కడ తిష్టవేసిన వారు కాదు. మెక్సికో నుంచి నదులు, పర్వతాలు దాటి అక్రమంగా చేరినవారు మాత్రమే. ఇలాంటివారికి ఆ దేశం ఎందుకు గుర్తిస్తుందన్నదే ప్రశ్న. మనదేశంలో అయితే రోహింగ్యాలు, లేదా బంగ్లాదేశీలు చేరితే మనం ఊరుకుంటాం . కానీ ఇతరదేశాలు ఊరుకోవని గుర్తించాలి. అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించ డానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్న తీరును అభినందించాల్సిందే. అక్రమంగా తిష్టవేసిన వారు ఏదేశం వారైన వెళ్లగొట్టినప్పుడు వెళ్లకతప్పదు. దీనిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. అమానుషమని గొంతు చించుకుంటోంది. మన విదేశాంగ విధానమేంటని ప్రశ్నిస్తోంది. ప్లకార్డులు పట్టుకుని పార్మలెంట్ ముందు గగ్గోలు పెడుతోంది. అమెరికా నుంచి అక్రమంగా గెంటేసి వారి జాబితాలో భారత్‌తో పాటు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానంలో తొలుత 104 మందిని అమృత్‌సర్‌కు పంపించారు. మరో 418మందిని గుర్తించి పట్టుకున్నట్లు కూడా అమెరికా మన విదేశాంగాశాఖకు తెలిపింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు గుర్తించారు. వీరంతా మెక్సికో ద్వారా అక్రమంగా తమ దేశంలో ప్రవేశించారని, వీరివద్ద ఎలాంటి పత్రాలు లేవని తెలుసుకున్నారు. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ సారథ్యంలో అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలించారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తిప్పి పంపించారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. చొరబాట్ల ద్వారా అక్రమంగా మరో దేశంలో ఉంటున్న వారికి చట్టబద్ధత అనేది ఉండదు. ఈ విషయం తెలిసీ కాంగ్రెస్ రాజకీయం చేయడం, విమర్శలు చేయడం కేవలం రాజకీయ ఎజెండా తప్ప మరోటి కాదు.

## ఢిల్లీ లో బీజేపీ గెలుపు తెలంగాణ భవిష్యత్తుకి మలుపు..

● బొక్క బాల్ రెడ్డి బిజెపి తెలంగాణ నాయకులు





**రాజేంద్రనగర్ వెలుతురు ఫిబ్రవరి 08:**
27 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత ఢిల్లీ లో బీజేపీ భారీ విజయం సాధించిన సందర్భంగా ఉప్పరపల్లి చౌరస్తా రాజేంద్రనగర్ నియోజకవర్గం లో తెలంగాణ నాయకుడు బొక్క బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకోని సంబరాలు జరిగాయి.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లాడుతూ, సూరజ్ నికలేగా కమల్ ఖిలేగా అన్న వాజ్ పేయి గారి మాటలు నిజంచేస్తూ కార్యకర్తలు, నాయకుల కృషితో ఢిల్లీ లో భారీ విజయం సొంతం చేసుకోవడం చాలా సంతోషాన్నిచ్చింది అన్నారు. ఢిల్లీ కి రెండు గ్రహణాలు అయిన కేజ్రీవాల్, కాంగ్రెస్ పార్టీ లు పూర్తిగా విరగడ అయిపోయినట్టే అని, ఇక ఢిల్లీ ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటారు అని చెప్పారు. దేశ రాజధాని నగరాన్ని అపరిశుభ్రంగా, కాలుష్య పట్టణం గా చేసిన ఘనత కాంగ్రెస్,ఆప్ లకి దక్కుతుంది అని,అందుకే ప్రజలు కాంగ్రెస్ కి కనీసం ఒక్క సీట్ కూడా ఇవ్వలేదు అని తెలిపారు.తాను ఇంతకుముందు కాంగ్రెస్ పార్టీ ఉప ప్రాంతీయ పార్టీ అని అన్నాను అని,కానీ అసలు పార్టీ అనే పదమే లేకుండా ప్రజలు రాజకీయంగా కాంగ్రెస్ కి సమాధి కట్టేశారు అని బాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రచారానికి వెళ్లి తెలంగాణ లో తమ ప్రభుత్వం కోసం చెప్పారు అని, ఇప్పుడు ప్రజలు ఇచ్చిన 0 సీట్లతో అయినా తెలంగాణలో తమ ప్రభుత్వం అనేది అసలు లేదని తెలుసుకుని తప్పుకుంటే గౌరవంగా ఉంటుంది అని విమర్శించారు. భవిష్యత్తులో,బీజేపీ కార్యలర్తల కృషితో ప్రధానమంత్రి మోదీ గారు, అమిత్షా గారి ఆశీస్సులతో తెలంగాణ లో కమలం వికసించడం తథ్యం అని బాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ముదిరాజ్ విట్టల్ శ్రీకాంత్ రెడ్డి బాలకృష్ణ సప్న పవన్ మల్లేష్ చారిప్రకాష్ వెంకటేష్ పెంటారెడ్డి హర్షిత రాజ్పాల్ నర్సింగ్ పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## శేరిగూడ లో బాణాసంచా పేల్చి, సీట్లు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేసిన బిజెపి నాయకులు, కార్యకర్తలు



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 08:**
భారతదేశ గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి నాయకత్వంలో రాజధాని ఢిల్లీ లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగించిన సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ శేరిగూడ లో గాంధీ విగ్రహం దగ్గర బాణాసంచా పేల్చి సీట్లు పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేసిన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వనపర్తి జిల్లా ఇన్చార్జ్ బోసు పల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చిరెడ్డి మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు గుజ్జ నరసింహారెడ్డి యువమోర్చా సభ్యులు లింగం శ్రీకాంత్ మున్సిపల్ జనరల్ సెక్రటరీ ఉపాధ్యక్షులు శ్రీశైలం రావుల కృష్ణ వెంకటేష్ శ్రీను మరియు కార్యకర్త బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ ఎన్నికలలో ప్రజా ఆశీర్వాదంతో అఖండ విజయం సాధించిన బీజేపీ

● ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో సంబరాల జరుపుకున్న మండల బీజేపీ నాయకులు



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 08:**
ఢిల్లీలో 27 సంవత్సరాల తరువాత ప్రజా ఆశీర్వాదంతో అఖండ విజయం సాధించిన బీజేపీ పార్టీ. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, మండల బీజేపీ నాయకులు సంబరాల జరుపుకోవడం జరిగింది. ఇట్టి కాయక్రమనికి ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు పోరెడ్డి నర్సిహ్మా రెడ్డి గారు, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపెల్లి ప్రతాప్ గారు, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ముత్యాల భాస్కర్ గారు, స్థానిక కౌన్సిలర్ నాయిని సత్యనారాయణ గారు, బూడిద నర్సింహారెడ్డి గారు, టకుల రాంరెడ్డి, దండే శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ రెడ్డి రమేష్ చారి,జెనిగా శ్రీనివాస్ యాదవ్, ఆకుల సంతోష్,విజాయ్, రాఘవేంద్ర,బాల శివుడు శ్రీహరి

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రంగారెడ్డి

**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 8 :** కార్యక్రమానికి తమ మద్దతు తెలియజేశారు.



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరులో కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి సంకల్పించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో పాటు ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్ రెడ్డి యాది రెడ్డి,యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి , వారి కుటుంబ సమేతంగా హాజరై ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ శుభ సందర్భంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు భారీ సంఖ్యలో హాజరై, ఆలయ నిర్మాణ ఎల్లప్పుడూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆలయ నిర్మాణం ద్వారా సమాజానికి శ్రేయస్సు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవ కార్యక్రమం భక్తుల ఉత్సాహం, భజనలు, మంగళ వాద్యాలతో ఆనందంగా, భక్తి పరవశంగా సాగింది. శంకుస్థాపన అనంతరం భక్తులకు మహాప్రసాద వితరణ నిర్వహించి, ఈ పవిత్ర సందర్భాన్ని మరింత ఘనంగా నిర్వహించారు.

## మృతుడి కుటుంబానికి భరోసా

● బీజేపీ నాయకుడు బండమీది కిరణ్

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 08:**
సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన నక్క సాయులు కుమారుడు నక్క విజయ్ ఆకస్మికంగా ఉరి పెట్టుకొని చనిపోవడం జరిగింది, అది తెలుసుకొని బీజేపీ మండల నాయకులు బండమీది కిరణ్ కుమార్ వారి కుటుంబికులను పరామర్శించి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ముందు ముందు ఏ ఆపద వొచ్చిన ఎల్లవేళలా అండగా ఉంటాము అని ధైర్యం చెప్పాడం జరిగింది. ఊర్లో ఎవరికీ ఏ ఆపద వొచ్చిన పార్టీలతో సంబంధం లేకుండా బీజేపీ పార్టీ అందరికి అండగా ఉంటుంది అని భోరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు నెల్లికంటి శ్రీశైలం, బండమిది రాజు, ఈదుల రాకేష్, కొలను నరేష్, ఆడెపు పరుశరామ్, బండమిది రాఘవేంద్ర, మేకల గణేష్, సింగపంగా చిన్ను, సింగపంగా వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## అక్రమ గంజాయి ముఠాను అరెస్టు చేసిన హయత్ నగర్ పోలీసులు





**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 8:**
అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఓ లేడీ ముఠా ను హయత్ నగర్ ఎక్సైజ్ పోలీస్ అధికారులు శని వారం నాడు పెద్ద అంబర్ పేట్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద పట్టుకున్నారు, ఈ ఘటనకు సంబంధించిన ఎక్సైజ్ పోలీసుల వివరాల ప్రకారం గుట్టు చప్పుడు కాకుండా గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన గంజాయి ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు, సునీత అనే మహిళ తన కారు లో ప్రత్యేకంగా తయారు చేసిన ఓ రాక్ లో గంజాయి ని అక్రమంగా తరలిస్తున్న విషయం హయత్ నగర్ ఎక్సైజ్ పోలీసుల దృష్టికి వచ్చింది, దీంతో పెద్ద అంబర్ పేట్ వద్ద మాటు వేసి గంజాయి తరలిస్తున్న మహిళ వద్ద నుంచి 14 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు, అయితే నిందితులు ఒరిస్సా నుండి హైదరాబాద్ కు తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు,కాగా ఈ గంజాయి రవాణా చేస్తున్న మహిళ సునీత తో సహా కారు డ్రైవర్ మరో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు,కాగా వీరు గంజాయిని ఎప్పటి నుంచి సరఫరా చేస్తున్నారో, ఎన్ని సార్లు గంజాయి సరఫరా చేస్తున్నారని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## వాణిజ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన



**మేడిపల్లి, వెలుతురు:-**
ఘట్ కేసర్ మున్సిపాలిటీలోని రైతు సేవా సహకార సంఘం లిమిటెడ్ ఆవరణలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో వాణిజ్య భవనానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ శంకుస్థాపన చేశారు.. ఈ ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు.. భవన నిర్మాణ పనులను త్వరతగతిని పూర్తి చేయాలని ఆయన అధికార్లను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి, బ్యాంక్ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు..





# తూర్పున పొడిచిన బహుజన పొద్దు పాపన్న



**నూతనకల్ వెలుతురు:**

రాజ్యం కర?షమైంది.. వీరులను బలి కోరుతుంది.. చరిత్ర అక్షర వశమైంది.. అగ్రవర్ణాల ఆధిపత్యానికి లొంగిపొయ్యింది.. అదే మన చరిత్ర.. బలవంతులు పాలనలో పాలితులెప్పుడు పీడితులే.. అగ్రవర్ణాలది అధికారమైతే నియంతృత్వమే బహుజనులకు బహుమతి అనే సూత్రాన్ని తిరిగ రాశాడు ఓ యోదుడు.. సబ్బండ వర్గాల అధిపత్యాన్ని సంపాధించాడు.. ఢిల్లీ కోటను పుణాదుల కాంచి కదిలించాడు.. కానీ అగ్రవర్ణాల అధిపత్యానికి గోల్కొండ కోటకు మొండెమై వేళాడాడు.. అతడే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆయన అసలు పేరు నాసగోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్.. సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్.. 16వ శతాబ్ధంలో ఈ పేరు ఒక సంచలనం.. రాజ్యాధికారం గురించి ఆలోచించడానికే భయపడేటి కాలంలో కత్తి పట్టాడు పాపన్న గౌడ్.. నవాబుల తాభేదారుగా మారిన అగ్రవర్ణాల దోపిడి వ్యవస్థపై పిడికిలి బిగించిన తిరుగుబాటు చేసి సింహాసనాన్ని అధిరోహించిన బహుజన సింహం పాపన్న.. 16వ శతాబ్ధం(18-08-1650)లో నాటి వరంగల్ జిల్లా ( ప్రస్తుతం జనగామా జిల్లా ) రఘునాధపాలెం మండలంలోని ఖిలాషాపూర్ లోని ఓ సామన్య గౌడ కుటుంబంలో జన్మించాడు సర్ధార్ సర్వాయి పాపన్న.. తండ్రి నాసగోని ధర్మన్న గౌడ్ చిన్నతనంలోనే మరణించడంతో తల్లి సర్వమ్మే అన్ని తానై సాకింది.. తల్లి సర్వమ్మకు పాపన్న ఒక్కడే కొడుకు కావడంతో గారాబంగా పెంచింది. పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను అవపోసన పట్టిన పాపన్న.. రాచరిక వ్యవస్థ నీడలో జాగీర్ దార్లు, జమిందార్లు సాగిస్తున్న అరాచకాలను చూచి చలించిపోయాడు.. అగ్రవార్ణాలపై తిరుగుబాటు లక్షణాన్ని పుణికి పుచ్చుకోని అధిపత్య పోరుకు జంగు సైరన్ ఊదాడు.. ఎన్నో అణిచివేతల మధ్య నిరంకుశ పాలనకు శరమగీతం పాడాలనుకున్నాడు.. అందుకే తన కులవృత్తిని కూడా పక్కన పెట్టి తన స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహేబ్ లను వెంట వేసుకోని పాపన్న గెరిల్లా సైన్యాన్ని తయ్యారు చేశాడు.. అగ్రకుల కోటలపై ఆదినుండే దాడులు చేస్తున్న పాపన్న పోరాటాన్ని చూసి 12 మందితో ప్రారంభమైన సైన్యం 12వేలకు చేరింది.. ఒకే సారి లక్ష్యాన్ని చేరుకోవడం అంత సులువు కాదని గ్రహించిన పాపన్న ఒక్కొక్క అడుగు ముందుకేస్తూ తన సైన్యంతో కలిసి పావులు కదిపాడు.. చిన్న చిన్న సంస్తానాలను ఆక్రమిస్తూ తన రాజ్యాన్ని విస్తరింప చేశాడు.. ఆయుద సంపదను, సైనిక సంపదను సమకూర్చుకున్నాడు.. నాటి పెత్తం దారులకు వ్యతిరేకంగా ఖిలాషాపూర్ లో పటిష్టమైన కోటను కట్టించాడు.. ప్రస్తుత కాలంలో పాపన్న కోటగా పిలుచుకునేటి ఆ కోట అతను కట్టించిందే.. బుజ బలం.. ఆయుధ బలం.. బలగాన్ని సమకూర్చుకున్న పాపన్న అనాధికాలంలోనే రాజనీతిని




సాగిచ్చిన చక్రవర్తులకు దీటుగా ఎదిగాడు.. ఒక్క మాటలో చెప్పాలంటె కొద్ది కాలంలోనే పాపన్న రాసిందే శాసనం అనే విధంగా మారిపోయింది వ్యవస్థ.. ఒక సామాన్యుడు అగ్రవర్ణాలపై సాగిస్తున్న పెత్తనాన్ని ఆనాటి పాలకులు, పెత్తందారులు తట్టుకోలేక పోయారు.. ఎలాగైనా పాపన్నను మట్టు పెట్టాలని వ్యూహాన్ని రచించి మొఘల్ పాలకుతో చేయి కలిపారు.. 1706లో పాపన్నను ఎలాగైనా మట్టు పెట్టాలనే ఉద్ధేశ్యంతో ఆనాటి మొఘల్ సేనాని ప్రయత్నించి తన బలాన్ని బలగాన్ని అంచనా వేయలేక యుద్దానికి వెళ్లి విఫలం అయ్యాడు.. 1707 లో ఔరంగజేబు మరణం అనంతరం బహదూర్ షా మొగల్ అధిష్టాన్ని అదిష్టించాడు.. అది చూసి అతని తమ్ముడు బీజాపూర్ సుల్తాన్ మహ్మద్ కామ్ బక్ష్ తట్టుకోలేకపోయాడు.. తన అన్న మీదికే తిరుగు బాటు బావుటా ఎగరవేశాడు.. దీంతో కుటుంబ కలహాలతో మొఘల్ సామ్రాజ్యం సతమతమవుతున్న నేపథ్యంలో వేళాది మంది సైన్యంతో మొఘలులపై తిరుగుబాటు చేసి వరంగల్ కోటను స్వాదీనం చేసుకున్నాడు.. అనంతరం భువనగిరి ఖిలాను ఆక్రమించి తనంటే ఆనాట అగ్రవర్ణ పాలకులకు అర్ధం అయ్యేలా చేశాడు పాపన్న.. ఒక్కొక్కటిగా పాపన్న సాధిస్తున్న విజయాలు మొఘల్ చక్రవర్తుల వెన్నులో వణుకుపుట్టించాయి.. ఇలా పాపన్న సైన్యాన్ని, బలాన్ని, బలగాన్ని సామర్ధ్యాన్ని చూసి న్యాయబద్దంగా పన్ను కట్టించుకోని గోల్కొండ కోటకు రాజుగా ప్రకటించాడు మొఘల్ చక్రవర్తి బహదూర్ షా.. ఒక కల్లు గీత కర్మికుడు



గోల్కొండ కోటకు రాజు కావడాన్ని అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోయాయి.. అందుకే పాపన్న బహుజన రాజ్యాన్ని కూకటి వేళ్లతో కూల్చడానికి ఎన్నో కుట్రలు చేశాయి.. అందులో బాగంగా పాపన్నతో మంచి మాటగా ఉంటున్న బహదూర్ షాకు లేనిపోని మాటలు చెప్పి పాపన్న మీదికి యుద్దానికి ఉసుగొలిపారు కొంతమంది అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు.. దీంతో 1709లో మొఘల్ సామ్రాన్యానికి పాపన్న సైన్యానికి మధ్య తాడికొండలో బీకర యుద్ధం జరిగింది.. కొన్ని నెలల పాటు సాగిన ఈ యుద్ధంలో పాపన్న సైన్యంలోని వీరులు ఒక్కొక్కరుగా నెలకొరిగారు.. బీకర యుద్ధంలో మొగలు సైన్యం పాపన్న బలగాన్ని మట్టుపెట్టింది.. కాలం ఎప్పుడు ఒకేలా ఉండదు.. ఓటమి వెన్నంటే ఉన్నప్పుడు వెనకడుగు వేయడంలో తప్పు లేదని భావించాడు పాపన్న.. తనదైన సమయం వచ్చినప్పుడు మళ్లీ తిరుగుబాటు సాగిస్తాను అనుకున్నాడు.. వెంటనే అక్కడి నుండి ఒక రహస్య ప్రదేశానికి చేరుకున్నాడు.. అలా చాలా కాలం పాటు కనపడకుండా పోయిన పాపన్న అనూహ్యంగా చాలా కాలం తర్వాత హుస్నాబాదు సమీపంలోని ఓ కల్లు మండువాలో కులవృత్తి చేస్తూ దర్శనమిచ్చాడు.. అప్పటికే పాపన్న కోసం ఊరూరా గాలిస్తున్న మొఘల్ సైన్యం పాపన్నను గుర్తించి తలను మొండాన్ని వేరు చేశారు. తలను మొగల్ చక్రవర్తి బహదూర్ షా కు బహుమతిగా పంపించి.. మొండాన్ని గోల్కొండ కోట గుమ్మానికి వేలాడ దీశారు.. స్వయం పాలన కోసం ఉద్యమించి.. బహుజన వర్గానికి ఊతమిచ్చిన పాపన్నను విగ్రహాలకే పరిమితం చేస్తున్నారు.. విగ్రహాలు పెడుతున్నారు... వీరుడు దీరుడు అంటూ పూల దండలేస్తున్నారు.. జేజేలు కొడుతున్నారు కానీ పాపన్న త్యాగాలకు తగినంత గుర్తింపు ఇప్పటికీ రాలేదు.. ఛత్రియుడే కత్తి పట్టాలనే సూత్రాన్ని మార్చి బహుజనుల సామ్రాజ్య స్థాపన కోసం కత్తి పట్టి తన ప్రాణాలను త్యాగం చేసిన పాపన్నను.. ఆయన త్యాగాలను తలుచుకోవడం మన బాధ్యత.. ఇప్పటికి అయినా పాపన్న త్యాగాలను యాదిచేసుకోని ఆయన త్యాగాలకు తగినంత గుర్తింపు అందించాలని కోరుకుందాం..

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ నిరసిస్తూ ఈనెల 10న హైదరాబాద్ లో జరిగే మహా ధర్నా జయప్రదం చేయండి

- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 8**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపి దేశ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేస్తున్న బిజెపి నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 10న ప్రజా సంఘాల ఆధ్వర్యంలోధర్నా చౌక్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల ప్రజా సంఘాల నాయకులతో జరిపిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన దేశ బడ్జెట్ అయినవారికి ఆకులో కాని వారికి కంచంలో అన్న చందంగా పక్షపాతంగా ఉందన్నారు. బిజెపి పాలిత మరియు ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు అధిక బడ్జెట్ కేటాయించి బిజెపి యేతర రాష్ట్రాలకు మొండి చేయి




చూపడం సరికాదన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పి చట్టం చేసేది లేదని,అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ స్పష్టం చేసింది ఉపాధి హామీ చట్టానికి కేవలం 86 వేల కోట్లు కేటాయించింది, ఉపాధి హామీ పథకానికి రెండు లక్షల కోట్లు ఇవ్వాలి. కనీస వేతనాల పెంపుకు గాను ఇతర శ్రామిక ప్రజల ఆదాయాలు మెరుగుపరచడానికి బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు లేవు. యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోడ్స్ అమలు జరపాలని సరళీకృత విధానాలు అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారు. 8 మంది బీజేపీ పార్లమెంటు సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా కానీ ఎటువంటి ప్రయోజనం రాష్ట్రానికి చేయలేదని అన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ తెలంగాణ ఐక్య ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో జరిగే మహా ధర్నాకు రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులు, విద్యార్థి,యువజన, మహిళా సంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు ,మత్యకార్మిక సంఘం జిల్లా నాయకులు కందుల హనుమంతు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భావండ్లపల్లి బాలరాజు, మేడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమల వికాసం

- **అవినీతి ఆప్ పార్టీని గద్దెదించారు**
- **కాంగ్రెస్ పార్టీకి గుండు సున్న ఇచ్చారు**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో సంస్థాన్ నారాయణపురం మండలంలో బీజేపీ సత్తా చాటుతాం**
- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దోనూరు వీరారెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 08:**

ఈరోజు భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు






బీజేపీకి పట్టం కడుతున్నారనడానికి ఇవ్వాళ వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలల ఫలితాలే సాక్ష్యమని అన్నారు.అవినీతికి వ్యతిరేకంగా పుట్టిన పార్టీగా గుర్తింపు పొందిన ఆప్ పార్టీ,అవినీతి పనులతో ఆప్ నాయకులు జైలుపాలు అయ్యారు.దేశ విచ్చిన శక్తులైన ఖలిస్తానీ ఉగ్రవాదులతో రాజకీయాలు నడిపారు.అదేవిధంగా తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీలను ఆవిష్కరించి ప్రచారం చేశారు.అయినా కాంగ్రెస్ కేవలం 5% ఓట్లు వేసినా ఒక్క సీటు కూడా గెలవకుండా ఢిల్లీ ప్రజలు గుండు సున్నా ఇచ్చి చిత్తుగా ఓడించారు.కాంగ్రెస్ ఇచ్చే బూటకపు హామీలను ఢిల్లీ ప్రజలు నమ్మలేదు.తెలంగాణలో అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా విఫలమయిందని,అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినందుకు తెలంగాణ ప్రజలు మోసపోయారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సంస్థాన్ నారాయణపురం మండలంలో భారతీయ జనతా పార్టీ జడ్పీటీసీ,ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, ఆ ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతామని అన్నారు. తధనంతరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించినందుకు మండల కేంద్రంలో బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్, ఒబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు దాసోజు వెంకటాచారి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నర్సింహా గౌడ్,జిల్లా నాయకులు వంగరి రఘు,నందగిరి జగత్ కుమార్,తంగెల్ల సత్తయ్య,జక్కర్తి బిక్షం,బండమీది కిరణ్,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,గొల్లూరి యాదగిరి సాగర్,ఆత్కూరి రాములు,సుర్వి వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను,నర్రి నర్సింహా,బూస శీను, గూడూరు మంజునాథ్ రెడ్డి,గుండె మల్లేష్ యాదవ్,చక్రి గౌడ్, నవీన్, శివ, శ్రవణ్, ప్రసాద్ బీజేపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీ బిజెపి విజయంతో చింతపల్లి మండల కేంద్రంలో సంబరాలు...



**చింతపల్లి వెలుతురు ఫిబ్రవరి 8**

బిజెపి డిల్లీలో విజయం సాధించిన సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, స్వీట్స్ పంచడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి చింతపల్లి మండల అధ్యక్షులు సముద్రాల నాగేష్ మాట్లాడుతూ అందేరా చలేగా.. సూరజ్ నిఖలేగా.. కమల్ ఖిలేగా.. అనే స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి మాటలు ఈరోజు నిజం అయ్యాయి అని ఢిల్లీ గెలవాలి అనే మాట ప్రతి ఒక్కరి నోట వినిపించింది అన్నారు.మాన్య శ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , గౌరవ హెూం మంత్రి అమిత్ షా దేశ బిజెపి అధ్యక్షులు జేపీ నడ్డా సారధ్యంలో 26 సంవత్సరాల తర్వాత ఢిల్లీలో అత్యంత ఘనవిజయం సాధించాం. ఈ విజయం వేల మంది కార్యకర్తల చెమట చుక్కల ప్రతిఫలం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దావ శ్రీనివాస్ చేనమని రాములు జిల్లా నాయకులు ఏటి కృష్ణ కుకుడాల రామకృష్ణ వెన్నం శేఖర్ శివర్ల రమేష్ ఎండి జాంగిర్ బొడ్డు మహేష్ గొడుగు శ్రీనివాస్ శేషు నల్ల సైదులు శివ కుమార్ లక్ష్మణ్ గడ్డి సైజులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రెస్ అకాడమీ చైర్మన్ మనువరాలు వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 8:**



హైదరాబాద్ లోని కేఎల్సీసి కన్వెన్షన్ హాల్లో శనివారం తెలంగాణ ప్రెస్ అకాడమి ఛైర్మెన్ కె.శ్రీనివాస్ రెడ్డి మనవరాలు సంజున - రాంనితిన్ రెడ్డి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆశీర్వదించారు. ఈ వివాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ వెంట మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు, అలాగే హైదరాబాద్ నర్సింగి లోని క్లాసీ డీసీఆర్ అపార్ట్మెంట్ లో డీఎస్పీ మందడి సందీప్ రెడ్డి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ ,మాజీ గ్రంథాలయ ఛైర్మెన్ రేగట్టే మల్లిఖార్జున రెడ్డి తదితరులు పాల్గొన్ని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నూతన వదువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**చండూర్ వెలుతురు ఫిబ్రవరి 08:**

గుంటి శీను కుమార్తె వివాహ వేడుకలు మాజీ వైస్ ఛైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ పట్టణాధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, గండూరి జనార్ధన్, బోయపల్లి బిక్షపతి గౌడ్, బొల్లం అశోక్, అందిర్కా రాజశేఖర్, పాల్గొనడం జరిగింది.

# వికసిత భారతాన్ని కోరుకున్నా డిల్లీ ప్రజలు

**- అప్పం శ్రవణ్ కుమార్**

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 08:**




డిల్లీ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని వికసిత భారతాన్ని కోరుకున్నారని జహీరాబాద్ బీజేపీ నాయకుడు అప్పం శ్రావణ్ కుమార్ అన్నారు. డిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత పాలన అందిస్తామని చెప్పిన ఆమ్ ఆద్మీ పార్టీ లిక్కర్ స్కాంతో తమ అసలు రూపం బయట పెట్టుకుందని చెప్పారు. అందుకే ఈసారి బీజేపీకి పట్టం కట్టారనీ తెలిపారు. పార్టీ విజయం కోసం పని చేసిన నాయకులు, కార్యకర్తలు, ఓటు వేసి గెలిపించిన ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సొంత గూటికి మాజి ఎంపీటీసీ దేష్ శెట్టి పాటిల్



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 08:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలోని గుంజెట్టి గ్రామానికి చెందిన మాజి ఎంపీటీసీ దేష్ శెట్టి పాటిల్ సుమారు 80 మందితో కలిసి బీజేపీ పార్టీ నుండి శనివారం నాడు స్థానిక జహీరాబాద్ శాసనసభ సభ్యులు కొనింటి మాణిక్ రావు సమక్షంలో తిరిగి బి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ గులాబీ కండువా వేసి తిరిగి స్వాగతం పలికారు. అనంతరం బీఆర్ఎస్ లో చేరిన మాజీ ఎంపిటిసి దేశెట్టి పాటిల్ ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముర్తుజ శ్రీకాంత్ రెడ్డి, లోకేష్ పటేల్ , గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలి

- కమున్సిపల్ లోని ప్రతి బూత్ లలో సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థుల గెలుపు కోసం బిజెపి ముఖ్య నాయకులు కృషి చేయాలి
- కడారి కల్పన యాదవ్ మున్సిపల్ అధ్యక్షురాలు
- ఢిల్లీలో బిజెపి గెలుపు చౌటుప్పల్ లో విజయాత్సవ ర్యాలీ



**చౌటుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 08:**

భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ లో శనివారం రోజున ముఖ్య నాయకుల సమావేశం. మున్సిపల్ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కొరకు మున్సిపల్ లోని ప్రతి బూత్ లలో సమావేశం ఏర్పాటు చేసి అభ్యర్థుల గెలుపు కోసం ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేసినారు. అదేవిధంగా స్థానికంగా వార్డులలో సమస్యల గురించి ముఖ్య నాయకులను అడిగి తెలుసుకున్నారు. మరియు ప్రతి బూతులలో ఇలాంటి ఒక సన్నాహక సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా ముఖ్య నాయకులను కోరినారు.

ఈ యొక్క కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, నాయకులకు పార్టీ ఎలా ముందుకు పోవాలి అనే దానిమీద అవగాహన కల్పించి పార్టీని మరింత బలోపేతం చేసి చౌటుప్పల మున్సిపల్ లో పార్టీ జెండా ఎగిరే విధంగా నాయకులను కోరారు.

ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త అందర్నీ కలుపుకొని పోయి పార్టీని బలోపేతం చేయాలని కోరిన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ను జనం నమ్మే పరిస్థితిలో లేరు. కాంగ్రెస్ తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి హామీలను నెరవేర్చడంలో విఫలం జరిగింది. అని అన్నారు.

అదేవిధంగా ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించటంతో చౌటుప్పల పట్టణంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచడం జరిగింది . యొక్క కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు , ఆలే చిరంజీవి, బత్తుల జంగయ్య గౌడ్, పాలకూర జంగయ్య గౌడ్, దాసోజు బిక్షమాచారి, లింగోజిగూడెం మాజీ సర్పంచ్ దీపిక,







మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, చినుకుని మల్లేశం యాదవ్ ,నల్ల అంజయ్య, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య యాదవ్, గోషిక పురుషోత్తం, బడుగు కృష్ణ, కడవేరు పాండు, వనం ధనంజయ, చేకూరి ప్రభాకర్ ,చికూరి వెంకటేశం, పెద్దగోని జంగయ్య, అమృతం దశరథ, ఊదరి రంగయ్య, నల్ల శివప్రసాద్ ,కొండపురం దుర్గయ్య , పర్ని శ్రీనివాస్ రెడ్డి,మల్లిగే రవి, బాతరాజు ప్రవీణ్ ,ఇటుకల దామోదర్ రెడ్డి ,బత్తుల మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో అసెంబ్లీ ఫలితాలు పురస్కరించుకొని కాళ్లకల్ లో సంబరాలు

**మనోహరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 08:**



భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ కాళ్లకల్ గ్రామంలో మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజున ఢిల్లీలో అసెంబ్లీ ఫలితాలు పురస్కరించుకొని సంబరాలు నిర్వహించడం జరిగింది బాణాసంచ కాలుస్తూ మిఠాయిలు తినిపించుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు కమ్మరి నరేందర్ చారి,ఎంపీటీసీ నత్తి లావణ్య, గ్రామ అధ్యక్షులు కొత్తూరు మల్లేష్,ప్రభాకర్ గౌడ్,బూత్ అధ్యక్షులు ఎల్లేష్ యాదవ్ ఈరక్క గోపాల్ మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్ శ్రీశైలం యాదవ్ నర్సింలు ముదిరాజ్ ఆంజనేయులు యాదవ్ సీనియర్ నాయకులు ఇంద్రకరణ్ వేణుగోపాల్ రెడ్డి కుమ్మరి నాగరాజు ఎర్ర కృష్ణ, నత్తి నరేష్ ముదిరాజ్, బాలు యాదవ్ యాదగిరి ముదిరాజ్, కుమ్మరి కృష్ణ, నెతికుంట శివరాం, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో ప్రారంభమైన శ్రీకృష్ణ అష్టాంగ యోగ క్లాస్

- శ్రీకోటి కళింగరాజు గురూజీ ఆధ్వర్యంలో యోగా తరగతులు
- షట్ చక్ర భేదనపై యోగ పరిచయ కార్యక్రమం





**తూప్రాన్, వెలుతురు ఫిబ్రవరి, 08:**

తూప్రాన్ లో శనివారం సాయంత్రం శ్రీ షిర్డీ సాయిబాబా ట్రస్ట్ లోని రెండవ అంతస్తులో శ్రీకోటి కళింగరాజు గురూజీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ అష్టాంగ యోగ తరగతులు ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ జగదీశ్వర్ కొబ్బరి కాయకొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దైవ భక్తి తోపాటు, దేశభక్తి ఉండాలని గురూజీ జాతీయ గీతం తో తరగతులు ప్రారంభమైయ్యాయి ఈ సందర్భంగా శ్రీకోటి కళింగరాజు గురూజీ మాట్లాడుతూ షట్ చక్ర భేదనపై యోగ పరిచయ కార్యక్రమం అందరికీ వివరించారు. యోగ అంటే ఏమిటి అనే అంశంపై వివరించారు. యోగ యొక్క ఆవశ్యకత గురించి వివరించారు. యోగ ద్వార ప్రయోజనాలు తెలిపారు. శ్రీకృష్ణ అష్టాంగ యోగ కోర్సు ప్రత్యేకత, ప్రయోజనాలు, షట్ చక్ర భేదన, కోర్సుకు హాజరయ్యే విధానం ఖర్చు గురించి విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏడిఈ ట్రస్ట్ చైర్మన్ ఎలేరి జగదీశ్వర్, లక్ష్మి, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ జానకిరామ్, యోగ గురువు మోహన్ రావు, పూల సాయిబాబా, గబ్బుల సంతోషి సిద్దీరాములు గుప్త, కొక్కొండ విజయలక్ష్మి వెంకట్ రాంరెడ్డి, మాలావత్ లింగం నాయక్, తదితరులు పాల్గొన్నారు. దాదాపు 100 మంది యోగా అభ్యాసకులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం పట్ల బిజెపి శ్రేణుల సంబరాలు...



**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 08:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల కరీంనగర్ పట్టణం హౌసింగ్ బోర్డ్ కాలనీ బిజెపి తోట సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. 26 ఏళ్ల తర్వాత చారిత్రక తీర్పు నిచ్చి, బిజెపికి పట్టం కట్టిన ఢిల్లీ ఓటర్లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అనిల్, రంగనాయకుల శ్రీనివాస్, ఉస్కో మల్ల సంజీవ్, బాసబత్తుల మహేష్ , తదితర నాయకులు , కార్యకర్తలు , కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

## హెల్మెట్, రాంగ్‌రూట్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

- సి పి శ్రీనివాస్
- ఇకనుండి రాంగ్ రూట్ లో వెళ్తే శిక్ష తప్పదు, రాంగ్రూట్ వెళ్తున్న 74 మండి వాహనాదారులకు జరిమానా

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08:**




పెద్దపల్లి పట్టణంలో ప్రధాన రహదారులపై తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు గాయల పాలు అవుతున్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. దానిలో భాగంగా పెద్దపల్లి లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో రాంగ్ రూట్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాంగ్ రూట్ లో వెళ్తున్న 74 మంది వాహనదారుల కు జరిమానాలు విధించడం జరిగింది. అనంతరం వారికి అవగాహన కల్పించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. దగ్గరే కదా.. రాంగ్ రూట్ లో వెళ్దాం, ఏమీ కాదులే అని అనుకుంటున్నారా? అర్జంట్ పని ఉంది రాంగ్ రూట్ లో ప్రయాణం చేయడం చాలా మీతో పాటు ఎదుటి వాహనదారులకు చాలా ప్రమాదం అని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో డ్రైవింగ్ చేయడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు సీఐ అన్నారు. గత జనవరి మాసంలో నెల రోజులు అవగాహన అన్ని వర్గాల ప్రజలకు కల్పించినాము మరియు పట్టణం లో ని జంక్షన్ లలో రాంగ్ రూట్ లో వెళ్లరాదని ఫ్లెక్సీ లు కూడా ఏర్పాటు చేసిన ప్రజలలో మార్పు రావటం లేదని, రేపటి నుండి ఎవరినైనా రాంగ్ రూట్ ప్రయాణం చేస్తే బారీగా జరిమానాలు విధించడం తో పాటుగా వాహనాలు సిజ్ చేయడం జరుగుతుంది, రాంగ్ రూట్ వెళ్లే వారి వలన సరైన మార్గం లో వెళ్లే వారికి ప్రమాదం ఉంది కావున వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

## మొదలైన స్వదేశీ మేళా పనులు భూమి పూజ చేసిన నిర్వాహకులు...

- స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళా నిర్వహణ...
- ఫిబ్రవరి 9న చేపట్టనున్న సైకిల్ ర్యాలీని , 10న తలపెట్టిన 5 కె రన్ ను 11 నుండి 16 వరకు జరగనున్న స్వదేశీ మేళాను విజయవంతం చేయండి...
- భారీ ఎత్తున సందర్శించనున్న స్వదేశీ మేళా...5 వేల మందితో భారీ ఎత్తున స్వదేశీ జాగరణ మంచ్ 'జాబ్ మేళా ....
- స్వదేశీ మేళా కన్వీనర్ చల్మెడ రాజేశ్వరరావు, స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సి ఏ ముక్క హరీష్ బాబు...





**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 08:**

స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన 'స్వదేశీ మేళా' ప్రారంభం కోసం శనివారం రోజున భూమి పూజ నిర్వహించారు . ఈ సందర్భంగా స్వదేశీ మేళా బాధ్యులు చల్మెడ రాజేశ్వరరావు , ముక్క హరీష్ బాబు లు మాట్లాడుతూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. 210కి పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు, ఉద్యోగాల కల్పన కోసం 120 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాయని తెలిపారు.. అలాగే 9వ తేదీన ఉదయం 6 గంటలకు కరీంనగర్లోని పలు ప్రాంతాల మీదుగా సైకిల్ ర్యాలీ ని,10 తేదీన 5 కె రన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. స్వదేశీ మేళా ను విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, నిరంజనా చారి , ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి , గోపికృష్ణ, పాక సత్యనారాయణ, నాగమల్ల వేణుమాధవ్, పుల్లూరి సంతోష్ అభిలాష్, అభిలాష్, మునీందర్ వేద పండితులు శ్రీ మంగళంపల్లి శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డు దరఖాస్తులకు బ్రేక్ అంటూ ప్రచారం

**అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఇసి వివరణ**

**హైదరాబాద్,ఫిబ్రవరి8( వెలుతురు):**

కొత్త రేషన్ కార్డులు, కొత్త రేషన్ కార్డుల్లో చేర్పులు, మార్పులకు అవకాశం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఎన్నికల కమిషన్ బ్రేక్ వేసిందన్న ప్రచారంతో గందరగోళం నెలకొంది. మీ సేవలో దరఖాస్తు చేసుకునే అవకాశానికి ఇసి బ్రేక్ వేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 41 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించిన విషయం తెలిసిందే.. కొత్త రేషన్ కార్డులు, పాత కార్డుల్లో మార్పులు చేర్పులకు మీ సేవా ద్వారా దరఖాస్తులు పెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇది నిరంతర ప్రక్రియ అని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని శు క్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఇసి బ్రేక్ వేసిందని వార్తలు ప్రచారం జరిగాయి. గతంలో ప్రజాపాలన సదస్సులు ఇటీవల జరిగిన గ్రామ, వార్డు సభల్లో భారీగా దరఖాస్తులు అందాయి. హైదరాబాద్ ప్రజాభవన్‌తో పాటు జిల్లాల్లో ప్రజావాణి కార్యక్రమం లోనూ దరఖాస్తులు వస్తున్నాయి. మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు స్వీకరించాలని డుప్లికేట్ లేకుండా అర్హులకు అందేందుకు వీలుంటుందని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి బ్రేక్ వేసినట్లు వస్తున్న వార్తలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ఎన్నికల సంఘం వివరణ ఇచ్చింది. అలాంటిది ఏమీ లేదని.. కొత్త రేషన్ కార్డుల జారీపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి ఆంక్షలు విధించలేదని.. మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని వివరణ ఇచ్చింది. మీ సేవ ద్వారానే రేషన్ కార్డుల్లో పేర్ల చేర్పులు, మార్పులు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. కానీ అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లను మాత్రం చేయలేదు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు కోసం ప్రజలు మీ సేవ సెంటర్‌కు వెళ్తే ఆ సర్వీసు అందుబాటులో లేదని చూపిస్తున్నది.

## ఘనంగా సత్యదేవుని ఆలయ వార్షికోత్సవం

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 08:**

కరీంనగర్ జిల్లా కేంద్రం రాంనగర్ లోని శ్రీ రమాసహిత సత్యనారాయణస్వామి, శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయ 21(ఏకవింశతి)వ వార్షికోత్సవము నేడు అత్యంత ఘనంగా నిర్వహించారు. దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మల్లిఖార్జున రజనీదేవి - రాజేందర్ దంపతుల నేతృత్వంలో సత్యదేవుని దేవాలయ 21 వసంతాల వార్షికోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపించారు. దేవాలయ అర్చకులు వేకువజామున స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనము, పంచసూక్త, మన్యుసూక్త హోమము, పూర్ణాహుతితో పాటు విశేష పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామివారి తిరు కళ్యాణమును వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మల్లిఖార్జున రాజేందర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక, భక్తి భావం, సేవా భావం ఎక్కడ ఉంటాయో అక్కడనే భగవంతుడు కొలువుతీరుతాడని రెండు దశాబ్దాల క్రితం ఈ గుడి నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు.



దినదినం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ దేవాలయం అభివృద్ధికి ఇతోదికంగా సహకరించారని అన్నారు. ప్రతి సంవత్సరం దేవాలయ వార్షికోత్సవాన్ని కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ యేడు కూడా 21 వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించామని అన్నారు. ప్రతి పౌర్ణమితో పాటు, భక్తుల సౌకర్యార్థం వారు కోరుకున్న రోజున స్వామివారి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పౌర్ణమి రోజు అన్నవితరణ కూడా జరుగుతుందని అన్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిత్యం దేవాలయ కమిటీ పర్యవేక్షణలో అన్ని సదుపాయాలు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. సత్యదేవుని దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని భగవత్ కృపకు పాత్రులైన భక్తులకు స్వామివారి ఆశీర్వచనంతో పాటు ప్రసాదవితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు టి. సంతోష్ కుమార్, దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మల్లిఖార్జున రజనీదేవి రాజేందర్ తోపాటు, కమిటీ చైర్మన్ చల్ల పద్మ హరికృష్ణ, మాజీ చైర్మన్ ఏ. కిరణ్ కుమార్, ప్రధాన అర్చకులు బహిరి అనీల్ కుమార్, తిరునహరి ప్రవీణ్ కుమార్, అర్చకులు బి. వెంకటసాయి, జే. కార్తీక్, కమిటీ సభ్యులు రామస్వామి గౌడ్, బొబ్బిలి శంకర్, వేదాంతం సత్యనారాయణ, బొల్లబత్తిని రవీందర్, బండిపెల్లి మారుతీ, పాత శేఖర్, తీగల మునీందర్, వరాల అంజయ్య, సుధగోని సర్వయ్య గౌడ్, వంగ హరీష్, దేవాలయ పీఆర్‌ఓ సీమకుర్తి మునీరాజ్, కమిటీ సభ్యులు, కాలనీ వాసులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08:**



బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ క్రీడా మైదానంలో, బిఆర్ఎస్ బెల్లంపల్లి పట్టణ యువజన అధ్యక్షులు, సబ్బని అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే క్రికెట్ టోర్నమెంట్ పోటీలను, మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి, స్నేహభావాన్ని పెంపొందించడానికి, ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. యువతలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి, క్రీడా పోటీలు ఏర్పాటు చేసిన సబ్బని అరుణ్ కుమార్ కు, ఆయన అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని, యువతను ఏకతాటిపై నడిపించాలని కోరారు. గెలుపోటములు సహజమని, ఎవరు గెలిచినా, ఓడిన నిరుత్సాహపడద్దని, స్పోర్టివ్ గా తీసుకోని, మరిన్ని పోటీల్లో పాల్గొని, పట్టుదలతో విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అరుణ్ కుమార్, మాట్లాడుతూ, ఈ పోటీల్లో పది జట్లు పాల్గొన్నాయని, క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసామనీ, గెలుపొందిన వారికి బహుమతులను సైతం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, నూనేటి సత్యనారాయణ, కొమ్మెర లక్ష్మణ్, మద్దెల గోపి, పైడిమల్ల చంద్రశేఖర్, గుడిసెల మనోహర్, ఆకుల సాయి, రంగం మహేష్, సంభోజి సురేష్, ఆర్గనైజర్ ఆవుల మంజు కిరణ్, బండారి రవీందర్, రాకేష్, అన్వేష్, అభి, తదితరులు పాల్గొన్నారు.

# జామా మసీద్ నూతన అధ్యక్షునిగా ఎం ఏ, రెహమాన్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని జమా మసీద్, నూతన అధ్యక్షునిగా ఎం, ఏ, రెహమాన్ ను, శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అడ్హాక్ కమిటీ సభ్యులు, మత పెద్దల, సమక్షంలో, ఎన్నికలు లేకుండా, ఏకగ్రీవంగా తీర్మానం చేసి నియమించారు. అనంతరం సభ్యులు, శుభాకాంక్షలు తెలిపి, పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఉచిత వైద్య శిబిరం

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08:**




మంచిర్యాల పట్టణం లొని ఎం కన్వె హాల్లో టచ్ హస్పిటల్ ఆద్వర్యంలోలో పోలీసులకు కార్డియాలజీ స్క్రీనింగ్ కు సంభందించిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు... మంచిర్యాల టౌన్ సిఐ ప్రమోద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిపి భాస్కర్ హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి రత్నపురపు ప్రకాష్,బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ,జైపూర్ ఏసిపి వెంకటేశ్వరరావు లు పాల్గొన్నారు... కార్యక్రమాన్ని ఉద్దేశించి డిసిపి మాట్లాడుతు పోలీస్ ఉద్యోగం అనేక సవాళ్లతో కూడినదని ,వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొని ముందుకు వెళ్లాలని అన్నారు...ప్రతి ఉద్యోగంలో ఒత్తిడి లు ఉంటాయని ,పోలీస్ ఉద్యోగంలో అవి సహజమని అన్నారు.పోలీసులు పిల్లల్ని, కుటుంబ సభ్యులను కాపాడుకుంటు సంతోషంగా జీవితాన్ని గడపాలన్నారు. మన ఆలోచన పద్దతులు ,అలవాట్లను మార్చుకొని ,ఆర్థిక స్తోమత తగ్గట్టు జీవితాన్ని సంతోషంగా గడపాలని సూచించారు.గుండెకు , ఆరోగ్యానికి సంబందించిన జాగ్రత్తలు తీసుకోవాలని,ఎట్టి పరిస్తితులలో సొంత వైద్యం చేసుకోరాదని సూచించారు. ఈ శిబిరంలో ప్రతి రోజుకు 20మందికి చొప్పున దాదాపు 500 మంది సిబ్బందికి ఆస్పత్రిలో వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనునట్లు తెలిపారు. టచ్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ రాజేష్ బుర్కండే గుండె సంభందిత వ్యాధులపై పోలీసులకి అవగాహన కల్పించారు... ఈ కార్యక్రమం లో టచ్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ తిరుమల్ రావ్ ,డాక్టర్ వికాస్,డాక్టర్ సుమన్,సిఇఓ రాజ్ పాల్ మేనేజింగ్ డైరెక్టర్ మాటేటి శ్రీనివాస్,డైరెక్టర్లు శేఖర్,శ్రీనివాస్ రెడ్డి,జాన్కర్ రెడ్డి సుభాష్ రెడ్డి,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీ తీర్పే రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిపీట్ అవుతుందని బీజేపి పట్టణ అధ్యక్షుడు వేదవ్యాస్ పేర్కొన్నారు

**ఆదిలాబాద్ వెలుతురు ఫిబ్రవరి 08:**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి భారీ విజయం సాధించడం పట్ల ఆదిలాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం ఎదుట ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారన్నారు. రానున్న కాలంలో బీజేపి మరిన్ని విజయాలు సాధిస్తుందన్నారు.. కార్యక్రమంలో నాయకులు గందె కృష్ణ .విజయ్. మురళీధర్. కృష్ణ యాదవ్ కరుణాకర్ రెడ్డి. సుభాష్. రవి రెడ్డి. అర్జున్ రాము సందీప్. సంతోష్. నిఖిల్. రమేశ్. దత్త. దము. సతీష్. తదితరులు పాల్గొన్నారు



# పిల్లలకు మంచి భవిష్యత్తు అందించేందుకు సమిష్టిగా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08:**

పిల్లలకు మంచి భవిష్యత్తు అందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ మోడల్ స్కూల్ స్థాపించి 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి పాఠశాల యాజమాన్య ప్రతినిధి సిరిపురం సత్యనారాయణతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయమైనదని, తల్లిదండ్రులు పిల్లల దైనందిన ప్రవర్తనను గమనిస్తూ వారి క్షేమం కోసం కృషి చేయాలని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కొరకు ముందస్తు ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రపంచంలోనే మన దేశంలో పిల్లల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. విద్యార్థులకు బాల్యం నుండి చదువుతో పాటు సామాజిక బాధ్యత, ఆటలు, కళలు ఇతర రంగాలలో వారికి గల ఆసక్తిని గుర్తించి ఆయా రంగాలలో వారు రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. పిల్లలకు టీం వర్క్ వల్ల కలిగే ఉపయోగాలను వివరించాలని, కలిసి పని చేస్తే సాధించలేనిది అంటూ ఏదీ లేదని తెలియజేయాలని అన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదల, ఏకాగ్రత, ఇష్టంతో కృషి చేసి సాధించాలని, ఈ క్రమంలో ఎదురయ్యే సవాళ్లను తెలివితో ఎదుర్కోవాలని అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో విద్య అభ్యసించిన ఎంతో మంది ఎన్నో రంగాలలో రాణిస్తూ ఉన్నత స్థానాలలో నిలిచారని, వారి స్పూర్తితో విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాలు సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు

- **ప్రజావ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ, నిరసన తెలిపిన ఎంసిపిఐయు నాయకులు.**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08:**

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందని, ప్రజా వ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా, శనివారం ఎం సి పి ఐ యు నాయకులు, పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో, నిరసన దీక్ష చేపట్టి, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 50 లక్షల 65 వేల కోట్ల రూపాయల కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీస కేటాయింపులు లేకపోవడం అన్యాయమని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకైనా, బడ్జెట్ రూపొందించకుండా, దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టడం సిగ్గుచేటని అన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను, తెలంగాణ పట్ల వివక్షపూరిత కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు నిరసనలు చేస్తున్నామని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆదాని, అంబానీల లాంటి కార్పొరేట్ శక్తుల కోసమే కేంద్ర బడ్జెట్ అన్నట్లుగా ప్రవేశపెట్టి రైతులను, కూలీలను, కార్మికులను, మహిళలను, విస్మరించారని, కనీసం గతంలో కేటాయించిన విధంగానైనా ఈ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా కోతలు విధించి, ప్రజా వ్యతిరేక బడ్జెట్ను ప్రవేశపెట్టి, దోపిడి వర్గాల పాలకులుగా నిరూపించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి వెన్నుముక అయిన వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి కాపాడేందుకు, నిధులు పెంచాల్సింది పోయి, సబ్సిడీలు తగ్గించారని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకకుండా, బడ్జెట్లో కోత విధించారని, పంటల ధరలను నియంత్రణకు బడ్జెట్ కేటాయింపు లేవని, ఈ బడ్జెట్ పేద ప్రజలపై భారంగా మారి, కార్పొరేట్ శక్తులకు వరాలుగా ఉన్నదని, ఇంకొక వైపు తెలంగాణ రాష్ట్రానికి ఏ విధమైన బడ్జెట్ కేటాయింపులు లేకుండా, తీరని అన్యాయానికి, వివక్షతకు గురి చేశారని, రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఉన్నా ఒరిగింది ఏమీ లేదని, గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని పరిపూర్ణంగా అమలు చేసే విధంగా బడ్జెట్ లేదని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి వివిధ వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యత ప్రకారం నిధులు కేటాయించే విధంగా పోరాడాలని నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి, ఆరేపల్లి రమేష్, తొగరి రాహుల్, ధోనే కృష్ణ, ఆకాష్, రవి తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 08:**



మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల శాసనమండలి సభ్యుల ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి నోడల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎన్నికల సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి సభ్యుల ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలను జిల్లాలో భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో పట్టభద్రుల శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 40 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నిక కొరకు 18 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, తదనగుణంగా ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ప్రిసైడింగ్ అధికారుల జాబితా తయారు చేయాలని, పోలింగ్ పర్సనల్, సెక్టార్ అధికారులకు డిస్పాచ్ అండ్ రిసెప్షన్ శిక్షణ అందించాలని, ప్రతి పోలింగ్ కేంద్రం గ్రౌండ్ ఫ్లోర్ లో ఉండేలా చూడాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలవుతున్న సందర్భంగా ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించినట్లయితే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ క్రింద చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ, రిసీవింగ్ కౌంటర్, అనౌన్స్మెంట్ స్టేజ్ 1 క్రింద ఆర్.ఓ., ఎ. ఆర్. ఓ , స్టేజ్ 2 లో ఆర్. ఓ. లను త్వరగా నియమించాలని, ఈనెల 10వ తేదీ ఉదయం స్టేజ్ 1 ఆర్. ఓ., ఎ. ఆర్. ఓ. లకు, మధ్యాహ్నం స్టేజ్ 2 ఆర్. ఓ. లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా తమకు కేటాయించిన విధుల నిర్వహణపై శిక్షణ అందించాలని తెలిపారు. పోలింగ్ పర్సనల్ (పి.ఓ, ఏ.పీ.ఓ.) లకు సంబంధించిన డాటా ఎంట్రీ పూర్తయిందని, వారికి కేటాయించిన మండలాలలో బ్యాచ్ లుగా విభజించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారుల సహాయంతో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సంబందిత తహసిల్దార్, మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు ప్రత్యక్షంగా పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, పోలింగ్ కేంద్రాలు ప్రభుత్వ భవనాలలోనే ఉండేలా చూడాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, పారిశుద్యం, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అవసరమైన బ్యాలెట్ బాక్సుల సంఖ్య సరి చూసుకోవాలని, మరమ్మతులు, పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.ఈ నెల 15వ తేదీలోగా అధికారులు, సిబ్బంది శిక్షణ కార్యక్రమం మండల కేంద్రాలలో మండల ప్రత్యేక అధికారుల సమక్షంలో పూర్తి చేయాలని తెలిపారు. రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, కమ్యూనికేషన్ ప్లాన్ లో భాగంగా పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, తహసిల్దార్, రాజస్వ మండల అధికారులు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఇతర అధికారుల కాంటాక్ట్ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలకు సైతం నోడల్ అధికారులను నియమించడం జరిగిందని, ఆర్.ఓ, ఏ.ఆర్.ఓ.ల జాబితా సిద్ధంగా ఉందని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల తర్వాత సంబంధిత గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి 08:**



ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ తో కలిసి జిల్లాలోని మంచిర్యాల పట్టణం సాయికుంట ప్రాంతంలో గల వెనుకబడిన తరగతుల బాలుర సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించి వంటశాల, భోజనం తయారీ విధానం, గదులు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో భాగంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచిందని, నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతోపాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పనులు చేపట్టి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరి గోడ, అదనపు గదులు ఇతర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఏకాగ్రతతో చదివి పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు. శారీరక కార్యకలాపాలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉండడంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించు కోవాలని తెలిపారు. విద్యార్థుల సంక్షేమంపై నెలవారిగా పేరెంట్స్ కమిటీ సమావేశాలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాల సాధన దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి వసతి గృహంలో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారి శ్రీహరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కేజ్రీవాల్‌కు యమునా శాపం తగిలింది

- భాజపా ఎంపీ మనోజ్ తివారీ విమర్శలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8( వెలుతురు):**
దేశ రాజధాని దిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో భాజపా తిరుగలేని ఆధిక్యం సాధించింది. ఆధిక్యాల్లో మ్యాజిక్ ఫిగర్ దాటి జోరు ప్రదర్శించింది. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ , మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా పరాజయం పాలయ్యారు. వెనుకంజలో ఉన్న ఆప్‌పై కాషాయ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది. యమునా నది శాపం తగలడం వల్లే వారు ఓడిపోయారంటూ వ్యాఖ్యానించింది. కేజ్రీవాల్ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. మంచి నీటికి బదులుగా మద్యం పంపిణీ చేశారు. యమునా నది శాపం వారికి తగిలింది. కాంట్రాక్టు కార్మికులు, ఉపాధ్యాయులు జీవితాలను అతలాకుతలం చేశారు. బస్సు డ్రైవర్లను తొలగించి.. వారి పెన్షన్‌ను నిలిపివేశారు. ఆయుష్మాన్ భారత్ ప్రయోజనాలను ప్రజలకు అందనివ్వకుండా అడ్డుపడ్డారు. భాజపా ప్రభుత్వం ఏర్పాటుచేశాక.. తొలి కేబినెట్ సమావేశంలో ఆరోగ్య పథకాల అమలుపై దృష్టిసారిస్తుంది‘ అని భాజపా ఎంపీ మనోజ్ తివారీ పేర్కొన్నారు. ‘మా పార్టీ యమునా నదిని పరిశుభ్రంగా మారుస్తుంది. ప్రజలు ఎప్పుడు కావాలంటే అప్పుడు నదీ తీరాలకు వెళ్లేలా సౌకర్యాలు కల్పిస్తుంది. నీటిలో మునిగేలా శుభ్రపరుస్తాం. దిల్లీ సీఎం అభ్యర్థి అంశంపై భాజపా అతిత్వరలో నిర్ణయం తీసుకుంటుంది. 20 ఏళ్ల పాటు ప్రభుత్వాన్ని నడిపించే సామర్థ్యం ఉన్న వ్యక్తినే నియమించే అవకాశం ఉంటుంది. ఇక కేజ్రీవాల్ పంజాబ్‌కు పారిపోక తప్పదు‘ అని ఎద్దేవా చేశారు. న్యూదిల్లీ అసెంబ్లీ స్థానంలో భాజపా అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ పరాజయం పాలయ్యారు. జంగ్‌పురలో మనీశ్ సిసోదియా ఓడిపోయారు. ఈ స్థానంలో భాజపా అభ్యర్థి తర్వీందర్‌సింగ్ గెలిచారు. మరోవైపు, కాషాయ పార్టీ అభ్యర్థి రమేశ్ బిధూరిపై స్వల్ప తేడాతో సీఎం ఆతిశీ విజయం సాధించింది. ముందునుంచి వెనకంజలో కొనసాగిన ఆతిశీ.. చివరి రౌండ్‌లో పుంజుకున్నారు.

# ట్రంప్ ఆదేశాలకు చుక్కెదురు

- ఉద్యోగుల సెలవుపై ఆర్డర్‌కు కోర్టు బ్రేక్




**న్యూయార్క్,ఫిబ్రవరి8( వెలుతురు):**
ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన ’అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ’ లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన సంగతి ఆదేశాలకు తాజాగా బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తునట్లు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక.. ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు ’యూఎస్ఏఐడీని మూసివేయాలి’ అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు. యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294 మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులోభాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. ఆదేశాలకు ముందు ఈ సహాయ సంస్థను తీవ్రవాద ఉన్మాదులు నడుపుతున్నారని, వాళ్లందరినీ వెళ్లగొట్టేస్తానని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అటు డోజ్ విభాగ సారథి, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కూడా దీనిపై మాట్లాడుతూ.. యూఎస్ఏఐడీ నేరగాళ్ల సంస్థ అని ఆరోపించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.

# ఆప్ ఓటమి వేళ... సచివాలయంలో ఫైళ్ల సీజ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8( వెలుతురు):**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర ఓటమి ఖాయం కావడంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం నుంచి ఏ ఒక్క ఫైల్ బయటకు వెళ్లొద్దని.. అన్ని రికార్డ్స్ భద్రపరచాలని ఆదేశించారు. గత పదేళ్లుగా ఆప్ అవినీతిపై బీజేపీ ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే. బీజేపీ అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో కాగ్ నివేదికలు ప్రవేశ పెడతామని ఇటీవల ప్రధాని మోడీ కూడా తెలిపారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి భారీ విజయం ఖాయమైంది. 70 అసెంబ్లీ స్థానాల్లో47 స్థానాల్లో కమలం పార్టీ దూసుకుపోతోంది. ఇక, కాంగ్రెస్ పార్టీ మూడోసారి కూడా జీరోకే పరిమితమైంది.




# ఆమ్ ఆద్మీ..అమీర్ బన్‌గయే

- కేజ్రీవాల్ తీరుతో జనంలో గుస్సా
- అందుకే ఆప్ ఘోరంగా ఓటమిపాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8( వెలుతురు):**
అరవింద్ కేజ్రీవాల్.. దేశ రాజకీయాల్లో ఈ పేరు ఒక సంచలనంగా దూసుకుని వచ్చారు. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నా హజారే చేసిన దీక్షతో ఒక్కసారిగా క్రేజ్ సంపాదించారు. మధ్యతరగతికి ప్రతిబింబంగా అందరి దృష్టిని ఆకర్షించిన ఆయన.. అన్నా హజారే ఉద్యమంతో ఎదిగి ఆ తర్వాత ఆప్‌ను నెలకొల్పి ఢిల్లీ గద్దెనెక్కారు. కామన్ మ్యాన్ ప్రోత్సాహంతో సింహాసనాన్ని అధిష్టించిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాళ్లు కొట్టిన దెబ్బకు తల్లడిల్లుతున్నారు. తాజా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఈ మాజీ సీఎం దారుణ ఓటమిని మూటగట్టుకున్నారు. ఢిల్లీలో మధ్యతరగతి ప్రజలు ఎక్కువ. దేశం నలుమూలల నుంచి వచ్చిన మిడిల్ క్లాస్ జనాల్లో చైతన్యం కూడా ఎక్కువే. అందుకే మార్పుకు శ్రీకారం



చుడతారు, తమ జీవితాలు మారుస్తారనే నమ్మకంతో కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్‌కు మద్దతుగా నిలిచారు. కానీ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో ఆప్ జాతీయ కన్వీనర్ పూర్తిగా విఫలమయ్యారు. అవినీతిని నిర్మూలిస్తారని అనుకుంటే అదే ఆరోపణలతో పరువు పోగొట్టు కున్నారు. లిక్కర్ స్కామ్‌తో ఏకంగా జైలుకు వెళ్లొచ్చారు. కేజ్రీవాల్‌తో పాటు ఆప్ ముఖ్య నేతలు మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్ కూడా కటకటాల పాలయ్యారు. దీనికి తోడు ఢిల్లీ సీఎం అధికార నివాసానికి సుమారుగా రూ.33 కోట్ల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్లు కాగ్ నివేదికలో తేలింది. ఇవన్నీ చూసిన ప్రజలు తట్టుకోలేకపోయారు. మార్పు తీసుకొస్తారని భావిస్తే ఢిల్లీని మరింత అగాథంలోకి కేజ్రీవాల్ నెట్టేశారనే భావన ప్రజల్లో పెరిగిపోయింది. అవినీతిని అంతమొందిస్తాడని భావిస్తే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోవడం, జైలు పాలవడం, గెలుపు కోసం సాధ్యం కాని అడ్డగోలు హామీలు ఇవ్వడం, విశ్వసనీయత కోల్పోవడం, లెఫ్టినెంట్ గవర్నర్‌తో వరుస వివాదాలు, యమునా నది ప్రక్షాళన చేయకపోవడం, వాతావరణ కాలుష్యం పెరగడం లాంటివన్నీ కేజ్రీవాల్ మీద ప్రజల్లో వ్యతిరేకత పెరిగేలా చేశాయి. దీంతో ఇన్నాళ్లూ ఆప్‌కు సపోర్ట్‌గా ఉన్న మధ్యతరగతి ప్రజలు ఒక్కసారిగా రివర్స్ అయ్యారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు తెలిపారు. అందుకే ఆ పార్టీ 27 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది. కేజ్రీవాల్‌తో సహా జైలుకు వెళ్లొచ్చిన ఆప్ నేతలను మధ్యతరగతి ప్రజలు ఓడించారనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఢిల్లీ జనాభాలో 40 శాతం ఉన్న మిడిల్ క్లాస్ ప్రజలు కొట్టిన దెబ్బ నుంచి కేజ్రీవాల్ కోలుకోవడం అసాధ్యమనే కామెంట్స్ వస్తున్నాయి.

# ఢిల్లీ విజయంతో ఎపిలో బిజెపి సంబరాలు

- జైలుపార్టీకి చరమగీతం పాడారన్న శ్రీనివాసవర్మ

**అమరావతి,ఫిబ్రవరి8( వెలుతురు):**
దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా ఘన విజయం సాధించడంతో ఏపీలోని పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. 27 ఏళ్ల తర్వాత దిల్లీ పీఠం కైవసం చేసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ’దిల్లీ గడ్డ భాజపా అడ్డా’ అంటూ నినాదాలు చేశారు. విజయవాడలోని భాజపా కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ సహా పలువురు నేతలు పాల్గొన్నారు. సామాన్యుల పార్టీగా ప్రారంభమై.. అవినీతి ఊబిలో కూరుకుపోయిన ఆప్ పార్టీకి అన్ని వర్గాల ఓటర్లు గుణపాఠం చెప్పారని అన్నారు. అవినీతి, కుంభకోణాలు, వారసత్వ, జైలు పార్టీలకు దిల్లీ ప్రజలు చరమగీతం పాడారని కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యంగా పనిచేసిన అందరినీ ’ఎక్స్’ వేదికగా ఆయన అభినందించారు. లక్ష్య సాధనలో అఖండ విజయం సాధించిన విజేతలకు, కార్యకర్తలకు శు



భాకాంక్షలు తెలిపారు. దిల్లీలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం ప్రజలకే చెందుతుందని ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ప్రజలంతా నిబద్ధతతో శ్రమించి భాజపాను గెలిపించారని ’ఎక్స్’ వేదికగా పేర్కొన్నారు. సుపరిపాలన, మౌలిక వసతుల కల్పన, కాలుష్య రహిత యమునను ప్రజలంతా ఆశించారని, పేదలకు ఇళ్లు, శుభ్రమైన తాగునీటి వసతులను కోరుకున్నారని అన్నారు. కులమతాలు, వర్గాలకు అతీతంగా ప్రజలంతా భాజపాపై తిరుగులేని విశ్వాసం ఉంచారని తెలిపారు. దిల్లీ ప్రజలు, భాజపా కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కెకె సర్వే అట్టర్‌ప్లాప్


**ఢిల్లీ ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తారుమారు**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8( వెలుతురు):**
తెలుగు రాష్ట్రాల్లో పొలిటికల్ సర్వేల్లో అనూహ్యంగా దూసుకొచ్చిన కేకే సర్వే మరోమారు విఫలం అయ్యింది. ఓటరు నాడి పట్టుకోవడంలో తడబడింది. ఏపీ ఎన్నికల ఫలితాల తర్వాత అతను ఓ ట్రెండ్.. ఎవరూ ఊహించని విధంగా అతను చెప్పినట్లే వైసీపీ సీట్లు రావటం అనేది సంచలనంగా మారింది. ఆ తర్వాత నుంచి కేకే సర్వేపై అంచనాలు భారీగా పెరిగాయి. హర్యానా ఫలితాలు భిన్నంగా వచ్చినా.. మహారాష్ట్రలో మాత్రం అతని ఎగ్జిట్ పోల్ సర్వే నిజం అయ్యింది. ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేకే ఎగ్జిట్ పోల్ కు భిన్నంగా వచ్చాయి. రివర్స్ అయ్యాయి. ఎగ్జిట్ పోల్ లో ఆప్ పార్టీ 44 సీట్లు.. బీజేపీ 26 సీట్లలో విజయం సాధిస్తుందని చెప్పగా.. ఫలితాలు మాత్రం వేరుగా వచ్చాయి. బీజేపీ 48 స్థానాల్లో, ఆప్ 22 సీట్లలో గెలుపొందింది. కేకే ఎగ్జిట్ పోల్ సర్వేకు క్వయిట్ ఆపోజిట్ లో ఎన్నికల ఫలితాలు రావటం విశేషం.ఏడాది కాలంలో కేకే సర్వే ఫలితాలు రెండు రాష్ట్రాల్లో ఆయన చెప్పినట్లు జరిగితే.. మరో రెండు రాష్ట్రాల్లో మాత్రం రివర్స్ అయ్యాయి. ఏపీ, మహారాష్ట్ర ఫలితాలు కేకే సర్వే నిజం అయితే.. హర్యానా, ఢిల్లీలో మాత్రం తప్పయ్యాయి. మొత్తానికి ఢిల్లీ ఫలితాలు మాత్రం కేకే సర్వేకు వ్యతిరేకంగా రావటం చర్చనీయాంశం అయ్యింది. కేకే సర్వే 50 శాతం మాత్రమే నిజం.. బొమ్మా బొరుసా అన్నట్లు ఉంటుందని కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

# 10న చంద్రబాబు అధ్యక్షతన బ్యాంకర్ల సమావేశం

- విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ

**అమరావతి,ఫిబ్రవరి8( వెలుతురు):**
ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్-ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది.ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్-ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు,



ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు.. ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

# అన్నిరంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

**ఎపి అవినాశ్ రెడ్డి ఘాటు విమర్శలు**

**వైఎస్ఆర్ కడప,ఫిబ్రవరి8( వెలుతురు):**
కూటమి ప్రభుత్వం అన్ని విధాలా విఫలం అవుతోందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ జిల్లా జెడ్పీ మీటింగ్ అనంతరం అవినాష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ‘ రైతులకు రూ.20 వేలు ఇస్తామన్నారు. ఇంతవరకు ఇచ్చింది లేదు. మా అధినేత వైఎస్ జగన్ 9 గంటల విద్యుత్ సరఫరా ఇస్తే దాన్ని 7 గంటలకు కుదించేందుకు ప్రయత్నిస్తున్నారు. అదే జరిగితే రో÷-లడెక్కుతాం.రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ లేదు. పంటల బీమా లేదు. కనీసం బీమా ప్రీమియం కూడా రైతులే కట్టుకోవాల్సి వస్తోంది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తులు వేలల్లో పెండింగులో ఉన్నాయి. వాటినీ మంజూరు చేయడం లేదు. గతంలో ఉన్న పథకాలూ అమలు చేయడం లేదు. గొప్పలు చెప్పుకున్న సూపర్ సిక్స్ అమలు అంతకన్నా లేదు. కానీ ఈ 9 నెలల్లో రూ.1.40 లక్షల కోట్లు అప్పు మాత్రం తెచ్చారు..ఎక్కడ ఖర్చు చేశారో తెలియదు. చంద్రబాబు అనుభవం ఉన్న ఆర్థిక వేత్త అని చెప్పుకుంటారు. ఆయన కచ్చితంగా సూపర్ సిక్స్ అమలు చేసి తీరాల్సిందే. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే ఆనాడు హామీలు ఇచ్చారు కదా. హామీలు అమలు చేయాల్సిన బాధ్యత వారిదే. ఆనాడు అలవిగాని హామీలు ఇచ్చి..ఓటరు దేవుడా అంటూ దండాలు పెట్టి ఇప్పుడు ఘోరంగా మోసం చేస్తున్నారు. ‘ అని అన్నారు.

# ఢిల్లీలో విజయంతో సిఎం అభ్యర్థిపై చర్చ

- తెరపైకి పలువురు పేర్లు రాక
- ముందంజలో పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8( వెలుతురు):**
ఢిల్లీ రాష్ట్రం బీజేపీ వశం అయ్యింది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ అసెంబ్లీని భారతీయ జనతా పార్టీ దక్కించుకున్నది. ఈ గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం వచ్చింది. ఢిల్లీలో 70 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. మ్యాజిక్ ఫిగర్ 36 స్థానాలకు మంచి బీజేపీ స్పష్టమైన ఆధిక్యంలో దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఢిల్లీలో బీజేపీ సీఎం అభ్యర్థి ఎవరు.. రేసులో ఎవరు ఉన్నారు అనేది చర్చగా మారింది.
పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ. బీజేపీ కీలక నేత. ఆప్ అగ్రనేత కేజ్రీవాల్‌ను గట్టిగా ఢీకొట్టిన లీడర్ గా పేరుంది. న్యూ ఢిల్లీ స్థానం నుంచి అరవింద్ కేజ్రీవాల్ పై బీజేపీ అభ్యర్థిగా రంగంలోకి దిగారు. కేజ్రీవాల్ ను ఓడించారు. 3 వేల 182 ఓట్లతో కేజ్రీవాల్ పై గెలిచారు. ఇతను ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడే ఇతను. సీఎం రేసులో ఉన్న మొదటి వ్యక్తి ఇతనే. ఆప్ పార్టీని ఛాలెంజ్ చేసి.. కేజ్రీవాల్ పై పోటీ చేసి మరీ గెలిచి.. ఢిల్లీ సీఎం రేసులో మొదటి స్థానంలో ఉన్నారు పర్వేష్ సాహెబ్ సింగ్ వర్మ.
మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీనే రమేష్ బిదూరి. ఇతను కరుడుగట్టిన ఆర్ఎస్ఎస్ వాది. మొదటి నుంచి బీజేపీ



పార్టీలోనే ఉన్నారు. సంఘ్ పరివార్ తో గట్టి అనుబంధం ఉంది. ఢిల్లీ సీఎం ఆతిశీపై పోటీ చేశారు. చివరి వరకు గట్టి పోటీ ఇచ్చారు. కేవలం వెయ్యి ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఢిల్లీలోనే పుట్టి పెరిగిన రమేష్ బిదూరి.. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ తరచూ వార్తల హెడ్ లైన్స్ లో ఉంటుంటారు. ప్రియాంక గాంధీ, ఆతిశీలపై ఈ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసి హైలెట్ అయ్యారు. ఢిల్లీ సీఎం రేసులో గట్టిగా వినిపిస్తున్న పేర్లలో రమేశ్ బిదూరి ఒకరు. కాకపోతే ఓడిపోవటం అనేది ఆయన కొద్దిగా మైనస్. అయినా సంఘ్ పరివార్ నుంచి గట్టి మద్దతు అతని ప్లస్ కాబోతున్నది.
ఢిల్లీ మాజీ సీఎం సుష్మా స్వరాజ్
కుమార్తెనే బన్సూరి స్వరాజ్. న్యూ ఢిల్లీ లోక్ సభ స్థానం నుంచి బీజేపీ ఎంపీగా ఉన్నారు. లాయర్ కూడానూ. అధిష్ఠానం దగ్గర మంచి పరిచయాలు ఉన్నాయి. మోదీ, అమిత్ షాతో ఉన్న పరిచయాలు కలిసి వచ్చే అంశం. ఢిల్లీ సీఎంగా మహిళను చేయాలి అనుకుంటే మాత్రం పరిశీలించే పేర్లలో బన్సూరి స్వరాజ్ ఒకరు.
మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ పేరు కూడా ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో ఒకరు. మాజీ ఎంపీ. రాహుల్ గాంధీని 2019 ఎన్నికల్లో ఓడించారు. 2024 ఎన్నికల్లో రాహుల్ గాంధీపై ఓడిపోయారు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో బాగా పని చేశారనే పేరు ఉంది. మీడియాలో కాకుండా గ్రౌండ్ వర్క్ చేశారని నేతలు చెబుతున్నారు. మోదీకి దగ్గర వ్యక్తి. హైకమాండ్ తో మంచి సంబంధాలు ఉన్నాయి. ఢిల్లీ సీఎం రేసులో వినిపిస్తున్న పేర్లలో స్మృతి ఇరానీ ఒకరు. దుష్యంత్ గౌతమ్ బీజేపీ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. దళిత నాయకుడిగా పేరుంది. ఈ ఎన్నికల్లో కరోల్ బాగ్ అసెంబ్లీ సీటు నుంచి పోటీ చేసిన దుష్యంత్ కుమార్ గౌతమ్.. ఆప్ అభ్యర్థి విశేష్ రవి చేతిలో ఓడిపోయారు. ఇది ఆయన మైనస్ పాయింట్. ఇదే సమయంలో దళిత నాయకుడిగా.. బీజేపీ పొలిట్ బ్యూరోలో మంచి పట్టున్న నేత. ఇది ప్లస్ అయినా.. ఓడిపోవటం అనేది మైనస్. దళిత లీడర్ నుంచి చూస్తే అతనికే ప్రయార్టీ ఉంటుంది అంటున్నారు.

# ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ

## - హరీశ్‌రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి8(వెలుతురు):** ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

# రిజల్ట్ చూసైనా కాంగ్రెస్ నాయకులు బుద్ధి తెచ్చుకోవాలి



## - రఘునందన్‌రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి8(వెలుతురు):** ఢిల్లీ ఎన్నికలు చూసైనా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ఏబీఎన్‌తో రఘునందన్ రావు మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు దమ్ము ఉంటే 76 అసెంబ్లీ 12 పార్లమెంట్‌ల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో చెప్పాలని అన్నారు. ఢిల్లీ ఎన్నికలకు కేటీఆర్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. కేటీఆర్‌కు కాంగ్రెస్ మీద అంత ప్రేముంటే బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ పార్టీలో మెర్జ్ చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీజేపీ సత్తా ఏంటో తెలుస్తోందని అన్నారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే మొహం లేని వాళ్లు మాట్లాడితే తాము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కేటీఆర్ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత బెటర్ అని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీకి గాడిదగుడ్డు వచ్చిందని ఎద్దేవా చేశారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఢిల్లీ ఫలితాలే పునరావృతం అవుతాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయాలను ప్రభావితం చేయబోతున్నాయని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తెలిపారు. 27 ఏళ్ల తర్వాత అవినీతి సామ్రాజ్యం హస్తినలో కూలిందని అన్నారు. మార్పు కోసమే ఢిల్లీ ప్రజలు బీజేపీని ఆదరించారని ఉద్ఘాటించారు. తాను ఢిల్లీలో పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తెలిపారు. దేశ రాజధానిలో మంచినీళ్లు దొరికే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో తాను ఉండొచ్చని.. అది హై కమండ్ నిర్ణయమని చెప్పారు. రేవంత్ రెడ్డికి లోకల్ బాడి ఎన్నికల భయం పట్టుకుందని విమర్శించారు. అందుకే ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు తర్వాత సర్పంచ్ ఎన్నికలు అంటున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం ఎదురు అవుతోందని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు నోటీసులు



**హైదరాబాద్,ఫిబ్రవరి8(వెలుతురు):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి అల్వాల్ పోలీసులు ఇండియన్ కోడ్ సెక్షన్ 35(3) ప్రకారం శుక్రవారం నోటీసులు జారీ చేశారు. గతేడాది మార్చిలో జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోకి విధుల నిర్వహణకు డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డి వెళ్తుండగా ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అడ్డుకుని విధులకు ఆటంకం కలిగించారని డీసీ అల్వాల్ పోలీసులకు 6 మార్చి, 2024లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ కమిషనర్‌పై ఎమ్మెల్యే ఆయన అనుచరులు భౌతికదాడికి ప్రయత్నించడంతో పాటు అసభ్యంగా మాట్లాడారని, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆయన అనుచరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీసీ లిఖిత పూర్వకంగా పోలీసులను కోరారు. దీంతో దర్యాప్తు చేపట్టిన అల్వాల్ పోలీసులు ఎమ్మెల్యేతో పాటు మరో ఇద్దరికి నోటీసులను పంపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఫోకస్

**హైదరాబాద్,ఫిబ్రవరి8(వెలుతురు):** స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతోపాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరఫున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

# బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం హిందూ సమాజానికి పెను ప్రమాదం

- పలితంగా అవినీతి కేసుల్లో కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడం లేదు
- అసలు కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి?
- నిరుద్యోగులు, మేధావులను నట్టేట ముంచినందుకా?
- టీచర్లు, నిరుద్యోగ పట్టభద్రులకు ఇచ్చిన ఒక్క హామీనైనా అమలు చేశారా?
- మోసాల కాంగ్రెస్ కు ఢిల్లీ ప్రజలు 'గాడిద గుడ్డు' ఇచ్చారు
- కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చిన బండి సంజయ్




**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 08:**

బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడంవల్ల భవిష్యత్తులో తెలంగాణలోని బీసీలో పోటీ చేసే స్థానాల్లో హిందూ సమాజం గెలిచే పరిస్థితి ఉండబోదని హెచ్చరించారు. గతంలో జరిగిన జీహెచ్‌ఎంసీ ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 4 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంతో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ముస్లింలు గెలిచారన్నారు. "ఒకవైపు కుల గణన సర్వేలో బీసీల జనాభా శాతాన్ని తగ్గించి దెబ్బతీస్తున్నారు. ఇంకోవైపు బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి యావత్ హిందూ సమాజాన్నే దెబ్బతీసే ఘోరమైన కుట్ర జరుగుతోంది. ఇంత అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాలు ఎందుకు స్పందించడం లేదు? వాళ్ల నోళ్లు ఎందుకు మూతపడ్డాయి?"అని మండిపడ్డారు. మేధావులు, పట్టభద్రులు ఈ విషయంలో మౌనంగా ఉండటం సమాజానికే అరిష్టమన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. మోసకారి కాంగ్రెస్ కు ఢిల్లీ ప్రజలు గాడిద గుడ్డును బహుమతిగా ఇచ్చి తగిన బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున సాయంత్రం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని రాంనగర్ చౌరస్తా నుండి గీతాభవన్ చౌరస్తా వరకు "పట్టభద్రుల సంకల్ప యాత్ర" నిర్వహించారు. ఈ యాత్రకు భారీ ఎత్తున యువకులు, ఉద్యోగులు, బీజేపీ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ యాత్రకు బండి సంజయ్ తోపాటు మెదక్, ఆదిలాబాద్ ఎంపీలు రఘునందన్ రావు, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకరమణారెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, రామారావు పటేల్, ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, ఉమ్మడి మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికల బీజేపీ మేనిఫెస్టోను బండి సంజయ్ ఆవిష్కరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు....

ఢిల్లీలో కాంగ్రెస్ కు ఏం మిగిలింది...ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కు ఇచ్చింది గాడిద గుడ్డు. ఇక్కడ కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చేది గాడిద గుడ్డే.

నిరుద్యోగ భ్రుతి 4 వేల రూపాయలిస్తామన్నారు. 14 నెలలైంది. ఈ లెక్కన ప్రతి నిరుద్యోగికి 56 వేల రూపాయలు బాకీ పడింది. ఒక్కరికైనా నయాపైసా ఇచ్చారా? ఏమిచ్చారు గాడిద గుడ్డు?

ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని హామీ ఇచ్చారు. డిగ్రీ పూర్తి చేస్తే 50 వేలు, పీజీ చేస్తే లక్ష రూపాయలిస్తామన్నారు. నయాపైసా సాయం చేశారా? ఈ లెక్కన ప్రతి విద్యార్థికి 5 లక్షల రూపాయల బాకీ పడ్డరు. కానీ ఏమిచ్చారు...గాడిద గుడ్డు ఇచ్చారు.



18 సంవత్సరాలు చదివిని ప్రతి యువతికి స్కూటీ ఇస్తామన్నారు. విద్యారంగానికి బడ్జెట్ లో 15 శాతం నిధులు కేటాయిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించారు. కానీ బీఆర్ఎస్ మాదిరిగానే 7 శాతం నిధులు దాటలేదు.... మాట తప్పిన కాంగ్రెస్ కు పట్టభద్రులు, టీచర్లు ఇవ్వాల్సింది కూడా 'గాడిద గుడ్డే'.

కేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి కూడా ఐరన్ లెగ్. వీరు ఎక్కడ ఏ పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం చేసినా ఆ రాష్ట్రాల్లో ఆ పార్టీలు మటాష్ అవుతున్నాయి. రేవంత్ రెడ్డి హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేస్తే.. అక్కడ కాంగ్రెస్ పార్టీ మటాష్ అయ్యింది. ఇగ కేసీఆర్ కూడా అంతే...

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓట్లేస్తే మీ ప్రమోషన్ల గురించి, డీఏల గురించి, నిరుద్యోగుల సమస్యలపై మాట్లాడే వారుండరు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ దే. ఫీజు రీయంబర్స్ మెంట్ అందక లక్షలాది మంది డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులు అల్లాడుతున్నరు. కాలేజీల యాజమాన్యాలు నష్టపోయి కాలేజీలు మూసుకునే దుస్థితి ఏర్పడింది. డబ్బులిస్తామని టోకెన్లు ఇచ్చి కూడా నయాపైసా చెల్లించకుండా విద్యార్థుల, కాలేజీల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని ప్రజలంతా ఎదురు చూస్తున్నారు. ఓటు హక్కు లేని రైతులు, మహిళలు కూడా కాంగ్రెస్ ను ఓడించి బీజేపీని గెలిపించాలని కోరుకుంటున్నారు.

317 జీవోకు వ్యతిరేకంగా టీచర్ల పక్షాన నిలబడి కలబడిందెవరు? పోలీసుల లాఠీదెబ్బలు తిని జైలు పాలైంది మేము. మీ కోసం రక్తం చిందించింది మేం. ఆరోజు సీఎం, మంత్రులుసహా ఎవరూ మీకు అండగా లేరు.

నిరుద్యోగ సమస్యపై గల్లీగల్లీలో పోరాడింది బీజేపీ. పీఆర్సీ కోసం ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన కొట్లాడింది బీజేపీనే. కానీ పొరపాటున గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటేయడంతో గాడిద గుడ్డు తప్ప మీకేం మిగిలింది. కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలంటే మీ అమూల్యమైన ఓటును బీజేపీ అభ్యర్థులకు ఓటేయాలి.

మోదీ ప్రభుత్వం మాట ఇస్తే తప్పదు. ఇచ్చిన మాట మేరకు 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నం. 12.75 లక్షల రూపాయల పన్ను మినహాయింపు ఇచ్చింది.

మేధావులారా... మీ తీర్పు కోసం యావత్ దేశం ఎదురు చూస్తోంది. మేధావులు తప్పు చేస్తే సమాజానికి తీరని నష్టం. దయచేసి మాట ఇచ్చిన తప్పిన కాంగ్రెస్ ను ఓడించండి. బీజేపీని గెలిపించండి.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు అభ్యర్థే లేరు. ఎందుకో తెలుసా? కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ జరుగుతోంది. ఆ రెండు పార్టీలు ఒక్కటే. మీకో విషయం తెలుసా? డ్రగ్స్ కేసులో ఆధారాలున్నా అరెస్ట్ చేయలే. కాళేశ్వరం స్కాంలో, ఫాంహౌజ్ కేసు ఏమైంది? ఫార్ములా ఈ రేస్ కేసులో అరెస్ట్ తప్పదని చెప్పిన కాంగ్రెస్ నేతలు ఎందుకు ముఖం చాటేశారో తెలుసా? ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరింది. ఢిల్లీలోనే కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నరు. ఫలితంగా బీఆర్ఎస్ కూడా అభ్యర్థిని నిలబెట్టకుండా కాంగ్రెస్ కు సహకరిస్తోంది.


బీసీల్లో ముస్లింలను చేర్చడం వెనుక పెద్ద కుట్ర జరుగుతోంది. బీసీలను దెబ్బతీసే కుట్ర జరుగుతోంది. గతంలో వైఎస్ హయాంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు ఇస్తే... జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీసీల స్థానాల్లో బీసీలు గెలవాల్సిన స్థానాల్లో ఒక్క హిందువూ గెలవలేదు. బీసీ జాతిని కాంగ్రెస్ అవమానిస్తోంది. పొరపాటున ముస్లింలను బీసీలుగా గుర్తిస్తే... గ్రామాల్లో వాళ్లదే రాజ్యం అవుతుంది. హిందూ సమాజం గెలవలేని దుస్థితి ఏర్పడుతుంది. బీసీ సమాజమంతా చేవ చచ్చిపోతుంటే బీసీ సంఘాలు ఏమైనయ్? ఎందుకు నోరు విప్పడం లేదు? కులాల పేరుతో పాపులేషన్ ను తగ్గిస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు?

మేధావి వర్గం ఆలోచించాలి. బీసీ కులాలకు అన్ని అగ్రవర్ణ కులాలు మద్దతు పలుకుతున్నయ్. బీసీలకు ఇంత ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బీసీలు ఏం చేస్తున్నారని అడుగుతున్నయ్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటు ద్వారా బుద్ధి చెప్పండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే... ముస్లింలను బీసీల జాబితాలో చేర్చకుండా అడ్డుకుంటాం... కాంగ్రెస్ కు గుణపాఠం చెబుతాం...

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన పెద్ద భోగస్. ఎన్నికల సంఘం తెలంణాలో 3.35 లక్షల మంది ఓటర్లుంటే... జనాభా మాత్రం 3 కోట్ల 70 లక్షల మంది మాత్రమే ఉన్నారట. తెలంగాణలో 4 కోట్ల 30 లక్షల మంది ఉన్నారని మేధావులు, నిపుణులు, గణాంకాలు చెబుతున్నయ్. మరి 70 లక్షల మంది ఎటు పోయారు? ఇదేమి అన్యాయం? కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీలు 51 శాతం ఉంటే... రేవంత్ రెడ్డి కుల గణన సర్వేలో 46 శాతానికి ఎట్లా పడిపోయారు? బీసీలను అణిచివేసే కుట్ర జరుగుతోందనడానికి, బీసీలను దెబ్బతీయడానికి కాంగ్రెస్ కుట్ర చేస్తుందనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంజిరెడ్డిని, టీచర్స్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్క కొమరయ్యను భారీ మెజారిటీతో గెలిపించి నీతి, నిజాయితీకి పట్టం కట్టాలని కోరుతున్నా....

# శీష్‌మహహాల్ ఆరోపణలతో ఉక్కిరిబిక్కిరి

- ఆమ్ ఆద్మీకి అద్దాల మేడ ఎలా అంటూ విమర్శలు
- అవినీతి వ్యతిరేక ఉద్యమంతో రాజకీయాల్లోకి కేజ్రీవాల్
- అన్నా హజారే సూచనలు సైతం పాటించని నైజం




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(వెలుతురు):**

2011 దిల్లీ జంతర్‌మంతర్.. అవినీతికి వ్యతిరేకంగా జన్‌లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయవాది అన్నాహజారే దీక్ష.. ఆ వేదికపై కళ్లద్దాలు పెట్టుకొని అటూ ఇటూ తిరుగుతున్న ఒక మధ్యవయస్కుడు మీడియా దృష్టిలో పడ్డాడు. మధ్యతరగతికి ప్రతిబింబంగా ఉన్న ఆయనే అరవింద్ కేజ్రీవాల్. అన్నా హజరే ఉద్యమంతో ఎదిగి అనంతరం ఆమ్‌ఆద్మీ పార్టీని నెలకొల్పి దేశంలో అవినీతి వ్యతిరేక ఉద్యమకారులకు ఆశాకిరణంగా కనిపించాడు. ఎమర్జెన్సీ కాలంలో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఉద్యమం తరహాలో దేశానికి ఆదర్శవంతంగా మారుతాడని ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షించారు. అయితే జన్‌లోక్‌పాల్ అని నినదించిన కేజ్రీవాల్ కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుబెట్టి తన అధికార నివాసాన్ని మరమ్మతులు చేసుకోవడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమైంది. ఢిల్లీ ఓటర్లకు దేశంలోని ఇతర ప్రాంతాల ఓటర్లకు చాలా తేడా ఉంటుంది. ఎక్కువ మధ్యతరగతి ఉద్యోగ ఓటర్లతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వారితో సహజంగానే చైతన్యం ఎక్కువగా ఉంటుంది. అందుకనే ఆయన సారథ్యంలో ఏర్పడిన ఆమ్‌ఆద్మీ పార్టీకి వారు మద్దతు ప్రకటించారు. స్థాపితమైన కొద్దినెలల్లోనే 2013లో జరిగిన దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లకు గాను ఏకంగా 28 సీట్లు గెలుచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొద్దికాలానికే పడిపోవడంతో 2015లో ఎన్నికలు నిర్వహించగా ఏకంగా 67 సీట్లు గెలవడంతో ప్రధాన రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. తరువాత 2020లో జరిగిన ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకున్నారు. మరోసారి విజయం సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో ఓటమి పాలవడం గమనార్హం. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నాహజారే అప్పట్లో కేజ్రీవాల్‌ను పార్టీ పెట్టవద్దని కోరారట. అయితే అందుకు భిన్నంగా కేజ్రీవాల్ ఆమ్‌ఆద్మీని నెలకొల్పి దిల్లీ అంటే ఆమ్ ఆద్మీకి కోటగా మార్చాడు. మూడోసారి సీఎంగా ఉన్న పదవీకాలంలో ఆమ్‌ఆద్మీ అవినీతి ఆరోపణలతో కూరుకుపోయింది. పలువురు మంత్రులతో పాటు సీఎంగా ఉన్న కేజ్రీవాల్ మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సివచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ అదే ఆరోపణల్లో కూరుకుపోవడంపై మీడియాలోనూ, ప్రజల్లోను పెద్ద ఎత్తున చర్చజరిగింది. సంప్రదాయ రాజకీయపక్షాలన్నీ అవినీతితో ఉన్నవని ఆరోపించిన కేజ్రీవాల్ అందుకు భిన్నంగా పార్టీ నిర్మాణం ఉంటుందని ప్రకటించినా ఆచరణలో విఫలమయ్యాడు. దిల్లీ సీఎం అధికార నివాసానికి దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు 'కాగ్' నివేదిక పేర్కొనడం భాజపాకు ఆయుధమైంది. విపక్షాలు ఇదే అంశాన్ని భారీ ఎత్తున ప్రచారం చేశాయి. దిల్లీ ఓటర్లలో ఎక్కువమంది విద్యాధికులు కావడంతో ఈ అంశాన్ని గుర్తించారు. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. హరియాణా ప్రభుత్వం యుమునానది నీటిని విషంగా మార్చి సరఫరా చేస్తుందన్న ప్రచారం పనిచేయలేదు. ప్రధాని మోదీ తాను ఆ నీటినే తాగుతానని ప్రచారంలో స్పష్టం చేశారు. దీంతో కేజ్రీవాల్‌ను ఓటర్లు నమ్మలేదు. హరియాణా సీఎం సైనీ సైతం ఆ నీటిని తాగి చూపించడంతో కేజ్రీవాల్ ఆరోపణలకు హేతుబద్ధత లభించలేదు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ స్థానే ఆమ్‌ఆద్మీపార్టీని తీర్చిదిద్దాలని కేజ్రీవాల్ ఆశించారు. దీంతో 2014 ఎన్నికల్లో ఏకంగా వారణాసిలో భాజపా పీఎం అభ్యర్థి నరేంద్రమోదీపై పోటీచేసి దారుణమైన ఓటమి చెందారు. అనంతరం కొన్నిరాష్ట్రాల్లో లభించిన ఓట్ల శాతంతో ఆమ్‌ఆద్మీని దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా రూపొందించాలని అనుకున్నారు. అయితే ఆందుకు మోడల్‌గా దిల్లీని రూపొందించలేదు. పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్, భాజపా విడిపోవడం కాంగ్రెస్ ప్రభావం తగ్గిపోవడంతో ప్రత్యామ్నాయంగా అక్కడి ఓటర్లు ఆమ్‌ఆద్మీని ఎన్నుకున్నారు. కానీ శాంతి భద్రతల సమస్యతో పాటు మాదక ద్రవ్యాలను అరికట్టకపోవడం...తదితర అంశాలతో దిల్లీలో ఉన్న పంజాబ్‌కు చెందిన ఓటర్లు భాజపాకు ఓట్లు వేశారు.

# విజయ్‌దేవరకొండ, రష్మిక బ్రేకప్



గత కొన్నేళ్లుగా హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికల మధ్య ఎఫైర్ నడుస్తుందనే రూమార్స్ సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు తమ మధ్య ఎలాంటి బంధం లేదని విజయ్ దేవరకొండ , రష్మిక క్లారిటీ ఇస్తునే ఉన్నారు. అయినప్పటికీ వీరిపై ఇలాంటి వార్తలు వస్తునే ఉన్నాయి. ఆ మధ్య విజయ్ దేవరకొండ , రష్మిక ఇద్దరూ వేర్వేరుగా ఒకే ఇంట్లో ఉంటున్న ఫొటోలను తమ సోషల్ మీడియాల్లో పోస్టు చేశారు. విజయ్ దేవరకొండ ఒక ఫోటో దిగిన బ్యాక్‌గ్రౌండ్‌లోనే .. రష్మిక కూడా ఫొటో దిగింది. బ్యాక్‌గ్రౌండ్‌లో ఉన్న పిట్టగోడ రెండూ సేమ్ టు సేమ్. దీంతో వీరిద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు నిర్ధారించుకున్నారు. రష్మిక తన అసిస్టెంట్ వివాహం కోసం హైదరాబాద్‌కు రావడం జరిగింది. అసిస్టెంట్ పెళ్లికి హాజరైన తర రష్మిక,విజయ్ దేవరకొండ ఇంటికి వెళ్లినట్టు తెలుస్తోంది. ఆ సమయంలో రష్మిక తీసుకున్న ఫొటో సోషల్ మీడియాలో ప్రత్యక్షం కావడంతో అందరు ఒక్కసారి షాక్‌కు గురైయ్యారు.విజయ్ ఇంట్లోనే రష్మిక ఉందని నెటిజన్లు కన్ఫర్మ్ చేసేశారు. రష్మిక, విజయ్ ఓ రెస్టారెంట్‌లో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించారు. దీంతో మరోసారి వీరిద్దరి రిలేషన్‌షిప్ గురించి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య విభేదాలు చోటు చేసుకున్నాయనే చర్చ ఇండస్ట్రీలో సాగుతోంది. దీనికి కారణం కూడా లేకపోలేదు. రష్మిక ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌లో నేను దయను దానితో వచ్చే ప్రతిదాన్ని ఎంచుకుంటాను. మనమందరం ఒకరికొకరు తోడుగా ఉందాం అంటూ చెప్పుకొచ్చింది. రష్మిక కాలుకు ఇటీవల గాయం అయింది. ఇటువంటి సమయంలో విజయ్ దేవరకొండ ఆమె పక్కన లేకపోవడంతోనే రష్మిక ఇలాంటి పోస్ట్ చేసిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

cinema

## ఇండియా సినిమాలకు దక్కని అవార్డులు

సినీ పరిశ్రమలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించే క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. శాంటా మోనికాలోని బార్కర్ హ్యాంగర్‌లో క్రిటిక్స్ ఛాయిస్ అవార్డుల వేడుక వేదికైంది. వివిధ భాషలకు చెందిన చిత్రాలు వివిధ కేటగిరీల్లో పోటీపడగా వాటిలో కొన్ని సినిమాలు విజేతలుగా నిలిచి అవార్డులు సొంతం చేసుకున్నాయి ఈ అవార్డుల్లో సమంత, వరుణ్ ధావన్ ప్రధాన పాత్రలో రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో వచ్చిన 'సిటడెల్ : హనీ బన్నీ' వెబ్ సిరీస్ పోటీపడింది. ఉత్తమ విదేశీ భాష సిరీస్‌ల జాబితాలో నామినేట్ అయిన 'సిటడెల్' అవార్డును గెలుచుకోలేకపోయింది. దీనిపై 'స్క్విడ్ గేమ్2' ఉత్తమ విదేశీ భాషా సిరీస్‌గా అవార్డును సొంతం చేసుకుంది. దీంతో స్క్విడ్ గేమ్ బృందానికి సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' కూడా ఉత్తమ విదేశీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో పోటీపడింది. ఈ చిత్రం కూడా నిరాశ మిగిల్చింది. దీంతో మన దేశం నుంచి ఈ పోటీల్లో నిలిచిన రెండూ అవార్డులు గెలుచుకోలేకపోయాయి.

# తండేల్ రికార్డుల మోత

అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ.ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. దీంతో సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. చివర 20 నిమిషాలు సినిమా మరో లేవల్లో ఉందని ప్రేక్షకులు అంటున్నారు. చందు మొండేటి సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ సినిమా ఆకట్టుకుంటుంది. మరోవైపు కలెక్షన్లలో కూడా 'తండేల్' సత్తా చాటింది. 'తండేల్' సినిమాకు తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ. 21.27 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో సినిమా విడుదలైనప్పటికీ తెలుగులోనే అత్యధికంగా వసూళు సాధించింది. నాగచైతన్య కెరీర్‌లో బిగ్గెస్ట్ ఓపెనింగ్ చిత్రంగా 'తండేల్' రికార్డ్ క్రియేట్ చేసింది.అంతేకాకుండా ఫిబ్రవరిలో విడుదలైన తెలుగు సినిమాల్లో ఇంత భారీ ఓపెనింగ్ మరే ఏ సినిమా సాధించలేదు.దీంతో అరుదైన ఘనత సాధించిన సినిమాగా తండేల్ నిలిచింది. సినిమా పాజిటివ్ రివ్యూస్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.




## పీఆర్‌గేమ్‌లోకి నేను ఆలస్యంగా వచ్చా : చైతన్య

'తండేల్' సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఓ రేడియోకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగచైతన్య ఆసక్తికర విషయాలు చెప్పారు. చిత్ర పరిశ్రమలో పీఆర్ యాక్టివిటీని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఉన్న రోజుల్లో తమ సినిమాని ప్రమోట్ చేసుకోవడానికి ప్రతిఒక్కరూ పీఆర్‌లను నియమించుకుంటున్నారని అన్నారు. సోషల్ మీడియా వేదికగా మనం చేసే ప్రమోషన్స్ వల్లనే సినిమా ఆడియన్స్‌లోకి వెళుందని అన్నారు. "పీఆర్ గేమ్‌లోకి నేను చాలా ఆలస్యంగా వచ్చాను. సోషల్ మీడియా కూడా అరుదుగా వాడుతుంటా. సినిమా కోసం వర్క్ చేశామా.. ఇంటికి వెళ్లామా.. మన జీవితం మనం చూసుకున్నామా అన్నట్లు ఉంటా. అంతేకానీ నాకు ఈ రాజకీయాలు తెలియవు. నువ్వు ఉన్న రంగంలో రాణించడం కోసం కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది. అప్పుడు తప్పదు. గత రెండేళ్లలో పీఆర్ అనేది ఎక్కువైంది. ప్రతి నెలా సుమారు రూ.మూడు లక్షలు ఖర్చు పెట్టకపోతే నువ్వు సరైన దారిలో ఉన్నట్లు కాదు. ఏదైనా సినిమా రిలీజ్ అవుతుందంటే తప్పకుండా పీఆర్ కోసం ఖర్చు పెట్టాలి. సినిమా గురించి ప్రేక్షకులు మాట్లాడుకునేలా చేయాలి. అందులో తప్పు లేదు. కానీ కొంతమంది కావాలని అనవసర ప్రచారాలు చేస్తారు. పక్కనోడిని తొక్కేయడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అది నాకు ఏ మాత్రం అర్థం కాదు. అలా చేయడం కూడా తప్పు. పక్కనోళ్లను ఇబ్బందిపెట్టే బదులు.. ఆ సమయాన్ని మన ఎదుగుదల కోసం ఉపయోగించుకోవడం.. ఆ డబ్బుతో ప్రశాంతంగా ఇష్టమైన విహార యాత్రలకు వెళ్లడం చేయొచ్చు కదా" అని నాగచైతన్య అన్నారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన 'తండేల్' సినిమాలో సాయిపల్లవి కథానాయికగా నటించారు. శుక్రవారం ఇది ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. నాగచైతన్య, సాయి పల్లవి నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు.



## అంతా వరకు తెచ్చుకోకుండా ఉండాల్సింది.. నాగచైతన్య

చైతన్య, సమంత పెళ్లైనా కొన్నాళ్లకే వీరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడంతో ఈ జంట విడాకులు తీసుకున్నారు. వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగచైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేశారు.విడాకులపై నాగచైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. కాని సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానులు కోరుకున్నారు. సమంతతో విడాకులు తర్వాత నాగ చైతన్య శోభితతో రిలేషన్‌లో ఉన్నాడు. నాగ చైతన్య శోభితతో ఉన్న బంధాన్ని పెళ్లిగా మార్చుకున్నాడు.ఈక్రమంలోనే సైలెంట్‌తో శోభితను రెండో వివాహం చేసుకున్నాడు.సమంత ప్రస్తుతం ఒంటరికి ఉంటున్నారు.నాగ చైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ లభించింది. క్లైమాక్స్‌లో నాగ చైతన్య అద్భుతంగా నటించారని ప్రేక్షకులు చెబుతున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సమంతతో విడాకులు గురించి నాగ చైతన్య స్పందించారు. బ్రేకప్ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునని, నేను కూడా అనుభవించానని నాగ చైతన్య చెప్పుకొచ్చాడు. నేను కూడా పెద్ద ఫ్యామిలీ నుంచి వచ్చాను.నేను సమంత ఒక్క రాత్రిలో ఈ నిర్ణయం తీసుకోలేదని, విడిపోదామనే పెద్ద నిర్ణయం తీసుకున్నప్పుడు ఎన్నిసార్లు ఆలోచించామని, మా నిర్ణయం సరైంది అనుకున్న తర్వాతే మేము ఇద్దరం ఇష్టపడే విడిపోయమని నాగ చైతన్య తెలిపారు. విడాకుల తర్వాత ఎవరి పనుల్లో వారు బిజీగా ఉన్నాము. అయ్యాము..ఎవరి జీవితాలు వాళ్లు చూసుకుంటున్నామని చైతన్య పేర్కొన్నారు. అసలు ఇలాంటి నిర్ణయం తీసుకునే పరిస్థితి వరకు తెచ్చుకోకూడదు.. కానీ అలా చేయాల్సి వచ్చింది.. ఏం జరిగినా ప్రతి దానికి ఓ కారణం ఉంటుందని నాగ చైతన్య సమంతతో జరిగిన డివోర్స్ గురించి చెప్పుకొచ్చారు.




## ర్యాంప్ వాక్‌తో అదరగొట్టిన రోజా కుమార్తె

చిత్ర పరిశ్రమలోకి సీనియర్ నటీనటుల వారసులు ఎంట్రీ ఇవ్వడం సర్వ సాధారణమే. అయితే వారిలో చాలా తక్కువమంది మాత్రమే వేరే రంగాల్లో కూడా అడుగుపెడతారు. ఆ విధంగా అక్కడ కూడా తమ టాలెంట్ నిరూపించుకోవాలని చూస్తుంటారు. ఎక్కువగా హీరోల కుమారులు, కుమార్తెలే ఎక్కువగా లైమ్ లైట్ లోకి వస్తుంటారు. ఇటీవల కాలంలో సీనియర్ హీరోయిన్ల కుమార్తెలు సైతం బాగానే పాపులర్ అవుతున్నారు. సీనియర్ నటి, మాజీ మంత్రి రోజా కుమార్తె.. అన్షు కూడా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. అయితే తాజాగా ఈ అమ్మడు మొదటిసారి ర్యాంప్ వాక్ చేస్తున్న ఫోటోలు కుర్రకారు గుండెల్ని కొల్లగొడుతున్నాయి. ఇప్పటికే రచయితగా తన ప్రతిభను చాటుకున్న ఆమె ఇప్పుడు ఫ్యాషన్ రంగంలోనూ తళుక్కుమంది. నైజీరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక 'గ్లోబల్ ఎంట్రపెన్యూర్‌షిప్ ఫెస్టివల్'లో సందడి చేసింది. ఫ్యాషనబుల్ దుస్తులు ధరించి ర్యాంప్ వాక్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆ ఫొటోలను తన సోషల్ మీడియా అకౌంట్స్ వేదికగా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ కు మరో హీరోయిన్ దొరికేసినట్టే అంటూ యూత్ అంతా క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.




## టైటిక్ కోసం రాజమౌళి కసరత్తు

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వం వహిస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' చిత్రం షూటింగ్ సైలెంట్‌గా మొదలైంది. ఇప్పటికే మహేష్ బాబు, ప్రియాంకా చోప్రాలపై ఓ కీలకమైన సన్నివేశాన్ని 5 రోజులపాటు అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్ లో తీర్చిదిద్దారు. తదుపరి షెడ్యూల్ కూడా త్వరలోనే మొదలు కానుంది. ఈ సినిమాలోని ఓ కీలకమైన పాత్రలో నానా పటేకర్ కనిపించబోతున్నారని టాక్. ఆయనపై కూడా లుక్ టెస్ట్ నిర్వహించారని ఇన్ సైడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో మహేష్ తండ్రి పాత్రకు చాలా ప్రాధాన్యం ఉందట. ఆ పాత్ర కోసం ఎవరిని ఎంచుకొంటారా? అనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. నానా పటేకర్‌ని తీసుకొంది మహేష్ తండ్రి పాత్ర కోసమా? కాదా? అనేది తెలియాల్సి ఉంది. మరో పక్క ఈ సినిమా టైటిల్ కోసం రాజమౌళి అన్వేషణ మొదలైంది. 'మహారాజ్' , 'గరుడ' అనే టైటిల్స్ ఈ సినిమా కోసం పరిశీలించారని టాక్ నడిచింది. ఇవి రెండూ ఇప్పుడు ఓల్డ్ టైటిళ్లు అయిపోయాయి. కాబట్టి వాటి జోలికి వెళ్లకుండా 'జనరేషన్' అనే అర్థం వచ్చేలా ఓ పాన్ వరల్డ్ టైటిల్ కోసం అన్వేషిస్తున్నారని తెలుస్తోంది. ఈ కథకు తరతరాల లింక్ ఉంది. అందుకే అలాంటి టైటిల్ యాప్ట్ అని భావిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఏ విషయాన్నీ రాజమౌళి బయటకు రానివ్వడం లేదు. ప్రియాంక చోప్రాని ఎంచుకున్న సంగతి కూడా అధికారికంగా ప్రకటించలేదు. మీడియాలో ఎన్ని కథనాలు వచ్చిన రాజమౌళి అండ్ కో నుంచి ఎలాంటి స్పందన లేదు.



## ఆప్ ఓటమి స్వయంకృతమన్న ఆమ్ ఆద్మీ

● కేజ్రీవాల్‌ల వినీతే కొంపముంచిందన్న హజారే



**ముంబయి,ఫిబ్రవరి8(వెలుతురు):**
ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హారే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారంటూ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజీవ్రాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను. ఆప్ నేతలు లిక్కర్ స్కామ్, అనివీతి ఆరోపణలలో చిక్కుకున్నారు. వాటి ఫలితంగా అరవింద్ కేజీవ్రాల్ ఇమేజ్ దెబ్బతింది. అందువల్లే ఆప్ నేతలకు, కేజీవ్రాల్‌కు ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలకు సేవ చేయడం భగవంతుడికి సేవచేయడమేనని, అలాంటి భావన లేకుంటే ఏ పార్టీ కూడా రాణించదని అన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు

- మందకృష్ణ మాదిగ



**హైదరాబాద్,ఫిబ్రవరి8(వెలుతురు):**
నిండు అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీ బి.వెంకటేష్ నేత, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాదరావు, బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, వివిధ సంఘాల నాయకులు సాయి కృష్ణ, సుధాకర్ గండే, పిట్ట శ్రీనివాస్ రెడ్డి,పెద్దాపురం నరసింహ, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి, దాసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం మరో నిర్ణయం

● మహానాడు రోడ్డు పేరును యథాయధంగా కొనసాగించాలని నిర్ణయం

**అమరావతి,ఫిబ్రవరి8(వెలుతురు):**
మహానాడు రోడ్డు పేరును యథాతథంగా ఉంచాలంటూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో దేవినేని అవినాష్ ప్రోద్బలంతో మహానాడు రోడ్డు పేరును దేవినేని రాజశేఖర్ రెడ్డి పేరుగా మార్చారు. మహానాడు పేరు కొనసాగించాలంటూ స్థానికుల నుంచి పెద్దఎత్తులో విజ్ఞప్తులు ప్రభుత్వానికి వచ్చాయి. స్థానికుల విజ్ఞప్తితో పాటు రోడ్డు చరిత్రను వివరిస్తూ మున్సిపల్ కమిషనర్‌కు విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు లేఖ రాశారు. ఈ లేఖపై స్పందించి రికార్డును పరిశీలించి, సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపల్ కమిషనర్ నివేదించారు. కౌన్సిల్ తీర్మానం వివాదాస్పదంగా ఉండటంతో ఆ తీర్మానాన్ని రద్దు చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




# ఢిల్లీ అభివృద్ధి కోసం బీజేపీకి పట్టంకట్టిన ప్రజలు

● కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

**అమరావతి,ఫిబ్రవరి8(వెలుతురు):**
ఢిల్లీ అభివృద్ధి కోసం ప్రజలు ప్రధాని మోదీకి పట్టంకట్టారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. సంక్షేమం, తాయిలాలతో ప్రజలను మభ్యపెట్టాలని కేజ్రీవాల్ చూశారని విమర్శించారు. ప్రజల్లో స్పష్టమైన మార్పు తాము ప్రచారం చేసినప్పుడే కనిపించిందని అన్నారు. ఢిల్లీలో వెహికల్ పొల్యూషన్‌తో పాటు పొలిటికల్ పొల్యూషన్ ఉందని అన్నారు. బీజేపీ గెలుపుతో పొలిటికల్, వెహికల్ పొల్యూషన్ పోతాయని చెప్పారు. సీఎం చంద్రబాబు, తాను ఢిల్లీ ఎన్నికల్లో ప్రచారం చేసిన చోట బీజేపీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారని గుర్తుచేశారు. ఎన్నికల్లో ఓడిపోయిన వారు ఏం మాట్లాడాలనేది ముందుగానే నిర్ణయించుకుంటారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకున్నారని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ మాటలు ప్రజలు విశ్వసించడం లేదన్నారు. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. కేజ్రీవాల్ ఢిల్లీ ప్రజలకు తాగునీరు, సరైన రోడ్లు కూడా ఇవ్వలేకపోయారని మండిపడ్డారు. కేజ్రీవాల్ మంచి చేస్తారని రెండుసార్లు గెలిపిస్తే అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నారని చెప్పారు. నీతి నిజాయితీతో రాజకీయం చేస్తానని గెలిచిన కేజ్రీవాల్ ఆ విధంగా చేయలేకపోయారని .. అందుకే ప్రజలు ఆప్‌ను ఘోరంగా ఓడించారని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.



27 ఏళ్ల తరువాత బీజేపీ అధికారంలోకి వచ్చింది: అడ్డూరి శ్రీరామ్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఏపీ కమలం నేతలు సంబురాలు చేసుకుంటున్నారు. బీజేపీ ఏపీ కార్యాలయంలో ఆనందోత్సవాలు మిన్నంటాయి. ఢిల్లీ గడ్డ బీజేపీ అడ్డా అనే నినాదాలతో బాణసంచా కాల్చి, బీజేపీ నాయకులు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేత అడ్డూరి శ్రీరామ్ మీడియాతో మాట్లాడారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారం చేపట్టిందని గుర్తుచేశారు. అవినీతి, అక్రమాల ఆరోపణలు ఎదుర్కొవటంతో ఆమ్ ఆద్మీ పార్టీని ప్రజలు తిప్పి కొట్టారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీలో అధికారంలో ఉన్నా అవినీతి పార్టీలను ప్రజలు తరిమి కొట్టారని చెప్పారు. రానున్న రోజుల్లో దక్షిణాది రాష్ట్రాల్లో కూడా బీజేపీకి ప్రజలు అధికారం ఇస్తారని తెలిపారు. ఢిల్లీలో బీజేపీకి అధికారం కట్టబెట్టిన ప్రజలకు అడ్డూరి శ్రీరామ్ ధన్యవాదాలు తెలిపారు.

**అవినీతే ఆప్ కొంప ముంచింది: శివన్నారాయణ**

బీజేపీకి అన్నివర్గాల నుంచి ఆదరణ లభించిందని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి శివన్నారాయణ తెలిపారు. అవినీతి అంతం అంటూ అధికారంలోకి ఆమ్ ఆద్మీ పార్టీ వచ్చిందని.. కానీ ఆ అవినీతిలోనే కేజ్రీవాల్ కూరుకుపోయారని విమర్శించారు. యమున నది కాలుష్యం అంటూ బీజేపీపై విమర్శలు చేశారని.. కానీ ప్రజలు మాత్రం బీజేపీ భారతదేశం విలువలు పెంచిన పార్టీ అని తెలుసుకున్నారని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ సాధారణ పార్టీ అని చెప్పి... ఇక్కడ జగన్ ఏ విధంగా ప్యాలెస్‌లు కట్టుకున్నారో... ఢిల్లీలో కేజ్రీవాల్ కూడా అదే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. అందుకే ఆప్‌ను ప్రజలు తిప్పి కొట్టారని శివన్నారాయణ పేర్కొన్నారు.

# కువైట్ వేధింపులు తాళలేకపోతున్నా

## రక్షించాలని మంత్రికి వేడుకోలు

**అమరావతి,ఫిబ్రవరి8(వెలుతురు):**
ఉపాధి కోసం కువైట్ వెళ్లి పని ప్రదేశంలో తాను పడుతున్న ఇబ్బందులను బాధితురాలు తెలిపింది. బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం కువైట్‌కు వెళ్లిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది 'నన్ను చాలా ఇబ్బందులు పెడుతున్నారు.. కాపాడండి' అంటూ వీడియోలో వాపోయింది. చాలీచాలని జీతాలతో బతుకుభారంగా మారిన కొందరు సగటు జీవుల కష్టాల కడలి నుంచి గట్టెక్కడానికి ఎడారి దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్నారు. ఇబ్బందుల్లో ఉన్నామంటూ బాధితులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తున్నారు. తాజాగా కోనసీమ జిల్లాకు చెందిన మహిళ వీడియో అందరినీ కదిలిస్తోంది. బతుకుదెరువునకు కువైట్ వెళ్లిన ఓ మహిళకు అగచాట్లు తప్పలేదు. తనను ఓ గదిలో బంధించి చిత్రహింసలు పెడుతున్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. తన ఏజెంట్ తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపింది. తనను కువైట్ తీసుకెళ్లిన ఏజెంట్ పెట్టే బాధలు భరించలేక స్వదేశానికి రప్పించేలా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ చర్యలు తీసుకోవాలని వేడుకుంటూ ఆ మహిళ వీడియో విడుదల చేసింది. కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్మలు ఆరు నెలల క్రితం ఓ ఏజెంట్ ద్వారా కువైట్‌కు వెళ్లింది. అక్కడ ఇళ్లలో పని చేసేందుకు ఓ ఏజెంట్ బాధితురాలని నియమించాడు. అక్కడ ఇళ్లలో పరిమితికి మించి పనులు చెప్పడంతో బాధిత మహిళ ఆ పనులు చేయలేకపోయింది. పనిలో నుంచి తీసేసి రూ.2 లక్షలు కట్టే వరకు వదిలేది లేదని ఆ ఏజెంట్ గదిలో బంధించాడు. తన పరిస్థితిని వివరిస్తూ కాకినాడ జిల్లా ఉప్పాడలోని తన కోడలు దుర్గకు ఆ మహిళ వీడియో పంపించింది. ఈ వీడియో చూసిన వారు బంధుమిత్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత మహిళను స్వదేశానికి తీసుకు వచ్చేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్న తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఏజెంట్ల చేతిలో మోసపోతున్నారు. మరికొందరేమో పని ప్రదేశంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉపాధి పేరుతో ఆయా దేశాలకు తీసుకెళ్లిన తర్వాత పని ఇప్పించకపోవడం, లేదా ఎవరూ చేయలేని అతికష్టమైన పనులను అప్పగిస్తూ బాధితులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఏజెంట్ల చేతుల్లో మోసపోతున్న ఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కువైట్, మస్కట్, సౌదీ వెళ్లి అక్కడ మోసపోయి.. దేశం కాని దేశంలో ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా, ఉపాధికోసం కువైట్‌కు వెళ్లి.. అక్కడ నరకయాతన అనుభవిస్తోన్న కొంతమంది బాధితులను ఏపీ ప్రభుత్వం క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చింది. అలాగే కోనసీమ జిల్లా మండపేటకు చెందిన అమ్ములు అనే మహిళ కూడా పనిచేసే చోట తాను ఎదుర్కొంటున్న ఇబ్బందులను వీడియో ద్వారా వివరించింది. స్వస్థలానికి సురక్షితంగా తీసుకురావాలని వీడియోలో వేడుకుంది. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధితులు ఎడారిలో తమ కష్టాలను వివరిస్తూ రక్షించాలని వేడుకున్న ఘటనలు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.

# శాసన మండలి ఎన్నిక నుంచి పారిపోయిన వైసీపీ

● ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి



**అమరావతి,ఫిబ్రవరి8(వెలుతురు):**
రాష్ట్రంలో జరుగుతున్న శాసన మండలి ఎన్నికల బరి నుంచి వైసీపీ ఎందుకు తప్పుకుందో సమాధానం చెప్పాలని ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా గుంటూరు జిల్లా మాచర్ల టీడీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం వైసీపీ ఈవీఎంలపై ఆరోపణలు చేసిందని, ఇప్పుడు శాసనసమండలి ఎన్నికలు బ్యాలట్ పేపర్లో జరుగుతాయని, కనుక వైసీపీ తాను చేసిన ఆరోపణలు నిరూపించుకునేందుకు ఇది చక్కటి అవకాశం కదా అని అన్నారు. కానీ, ఇప్పుడు ఎన్నికల బరి నుంచి తప్పుకోవడంతో వారు చేసిన ఆరోపణలు నిరాధారమైనవిగా రుజువైందని చెప్పారు. రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం 9 నెలల కాలంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక సమస్యల దృష్ట్యా ఇచ్చిన హామీలు అమలులో కాస్త ఆలస్యం కావొచ్చు గానీ అమలు చేయబోమని చెప్పడం లేదని ఆయన స్పష్టం చేశారు. వైసీపీ మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని గందరగోళంలో ప్రజలు బతికారని, నేడు సగర్వంగా రాష్ట్ర నడిబొడ్డున ఉన్న అమరావతి రాజధాని అని ప్రజలు తలెత్తుకు తిరిగేలా చేశామని చెప్పారు. రాష్ట్రంలో ప్రాంతాల వారీగా రెచ్చగొట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని జీవీ రెడ్డి ఆరోపించారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. కృష్ణా, గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకోవాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. సమావేశంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.



## ఢిల్లీ ఫలితాలు మోడీపై నమ్మకానికి నిదర్శనం

- పవన్‌కళ్యాణ్

**అమరావతి,ఫిబ్రవరి8(వెలుతురు):**
ఢిల్లీ ఫలితాలు ప్రధాని నరేంద్ర మోడీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మోడీ లక్ష్యాలను అందుకోవడంలో ఢిల్లీ పాత్ర కీలకమని ప్రశంసించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో జనసేన అధినేత, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం శుభపరిణామం అని కొనియాడారు. డబుల్ ఇంజిన్ సర్కార్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బిజెపి హామీలను ప్రజలు నమ్మారని, మిత్రపక్ష నాయకులకు అభినందనలు తెలిపారు.

## మా అమ్మను గృహనిర్బంధం చేశారు

● మెహబూబా కూతురు ఇల్తిజా ఆరోపణ

**శ్రీనగర్,ఫిబ్రవరి8(వెలుతురు):**
తనను, తన తల్లి, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీలను శనివారం గృహ నిర్బంధంలో ఉంచినట్లు పిడిపి నాయకురాలు ఇల్టిజా ముఫ్తీ పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో వీడియోను పోస్టు చేసారు. బుధవారం సైన్యం కాల్పుల్లో మరణించిన ట్రక్ డ్రైవర్ కుటుంబాన్ని పరామర్శించడానికి పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సోపోర్‌కు వెళ్ళాలని అనుకున్నారు. ఆమె మాట్లాడతూ 'నా తల్లిని, నన్ను గృహ నిర్బంధంలో ఉంచారు. సైన్యం వసీం మీర్‌ను కాల్చి చంపిన సోపోర్‌ను సందర్శించడానికి ఆమె వెళ్లాల్సి ఉన్నందున మా గేట్లు మూసివేశారు' అని ఇల్టిజా ముఫ్తీ ఎక్స్ లో ఒక పోస్ట్‌లో తెలిపారు. మఖాన్ దిన్ కుటుంబాన్ని కలవడానికి నేను కథువాను సందర్శించా లనుకున్నాను. నన్ను బయటకు వెళ్లడానికి కూడా అనుమతించడం లేదు. ఎన్నికల తర్వాత కూడా కాశ్మీర్‌లో ఏమీ మారలేదు. ఇప్పుడు బాధితుల కుటుంబాలను ఓదార్చడం కూడా నేరంగా పరిగణించ బడుతోందని ఆమె పేర్కొన్నారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com